
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
20
బుధవారం 23 ఆగస్టు 2017



ఆదివాసీ గ్రామాల్లో..

జగాయే మాతరి పూజలు



గ్రామ పొలిమేరకు వంట సామగ్రిని తీసుకెళ్తున్న గిరిజనులు

6

కానరాని ఐటీడీఏ !

- నిర్లక్ష్యపు నీడలో గిరిజన పాఠశాలలు
- బోధన సిబ్బంది లేక ముందుకు సాగని చదువులు
- రెండేళ్లుగా అందని యూనిఫాంలు
- అరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు
- అడుగడుగునా ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యం!
- అక్షరాలకు దూరమవుతున్న అడవి బిడ్డలు



గుడిహత్నూర్‌లోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల



ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ఏర్పాటు చేసినా.. ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాస్తా నాలుగు జిల్లాలుగా విడిపోయినా.. ఐటీడీఏ పాలన మాత్రం యథావిధిగానే కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలు 134, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు 906 ఉండగా వీటి పరిధిలో మొత్తం 55వేల 234 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోంది. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా తమ తలరాతలు మారడం లేదని గిరిజనులు వాపోతున్నారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ గిరిజనుల అభివృద్ధిపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని పలువురు పేర్కొంటున్నారు.



తలమడుగులో తాత్కాలిక షెడ్డులోనే పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

8

పత్తి పంటకు ప్యారగిల్లు

- వాడిపోతున్న పత్తి పంట
- ఆందోళనలో అన్నదాతలు
- ఉట్నూర్ మండలంలోనే సుమారు రూ.3.50 కోట్ల నష్టం
- ఐదు వందల ఎకరాలకు పంట తెగులు
- ఇటీవల గాలితో కూడిన వర్షాలతోనే కొత్తరకం తెగులు : వ్యవసాయాధికారులు



తెగులు సోకిన పత్తిపంట

9

తంగ్ర చెట్టు ఆకు తిని 40 మేకల మృతి



రిమ్మ అటవీ ప్రాంతంలో మృతి చెందిన మేకలు

3

కాంగ్రెస్‌లో..

మారనున్న సమీకరణలు

- ఉమ్మడి జిల్లా బాధ్యతలు మహేశ్వర్‌రెడ్డికి
- మొదట నిర్మల్ జిల్లాలో ఫార్ములా అమలుకు యాక్షన్‌ప్లాన్
- ప్రభుత్వ పథకాల లోపాలపై సీరియస్‌గా దృష్టి
- స్థానిక నేతలపై వచ్చే ఆరోపణలపై ఫోకస్
- 'జనం ముంగిట హస్తం' పేరిట శ్రేణుల సన్నద్ధం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ తన రాజకీయ కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన కుంతియా తన పొలిటికల్ ఫార్ములాను జిల్లా నేతలకు బోధించినట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ శ్రేణులు 2019 ఎన్నికల వరకు తమ కార్యకలాపాలను కొనసాగించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ సెగ్మెంట్‌లలో కుంతియా ఫార్ములా అమలు బాధ్యతను డీసీసీ అధ్యక్షుడు ఏలేటీ మహేశ్వర్‌రెడ్డికి అప్పగించినట్లు తెలిసింది.



8

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం

- వై. సంపత్ కుమార్, మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి



మందమర్రి : ప్రజాహితం, సమాజ చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని జిల్లా పౌరసంబంధాల అధికారి సంపత్ తెలిపారు. ప్రభుత్వం పాత్రికేయులకు పెద్దపీట వేసున్నదని ఈ క్రమంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నదని పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి : జర్నలిస్టుల కోసం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారు?

అధికారి : ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది. ఈమేరకు పలు పథకాలు అమలుచేస్తున్నది. జీఓ 289 ప్రకారం, పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తున్నాం. ఇప్పటికే 181మందికి బస్, రైల్వేపాసులు, 161 మందికి హెల్త్ కార్డులు అందజేశాం. వీరిలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి : విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎలాంటి సహాయం అందిస్తున్నారు?

అధికారి : ప్రభుత్వం ప్రత్యేకంగా జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటుచేసింది. విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయంతో పాటు వారిళ్లలో పెళ్లీడు ఆడపిల్లలు ఉంటే వివాహానికి రూ.3 లక్షల చొప్పున అందజేస్తున్నాం. పిల్లల ఉన్నత చదువుల కోసం అర్హతను బట్టి ఆర్థిక సాయం మంజూరుచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : అక్రిడిటేషన్‌కార్డుల జారీకి ఎలాంటి నిబంధనలున్నాయి?

అధికారి : పత్రికలు, చానళ్లలో పనిచేసే జర్నలిస్టులకు ఆయా సంపాదకులు, బ్యూరో ఇన్‌చార్జిలు అందించే లేఖల ఆధారంగా ఆక్రిడిటేషన్ కార్డులు మంజూరుచేస్తున్నాం. ఈ అంశాన్ని అక్రిడిటేషన్ కమిటీ చూసుకుంటుంది. గతంలో ఇచ్చిన కార్డుల సంఖ్య ఆధారంగా ప్రస్తుతం అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో జర్నలిస్టుల కోసం భవనం లేదుకదా? నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారా?

అధికారి : జిల్లాలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా భవనం లేదు. జర్నలిస్టులు కోరుకుంటే తప్పకుండా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో దాదాపు 561 మందికిపైగా విలేకరులున్నారు. వీరంతా సమావేశమయ్యేందుకు జిల్లాకేంద్రంలో భవనం ఉంటే బాగుంటుంది.

గణ'పత్రం'.. పర్యావరణ మిత్రం!

● గణపతి పూజలో 21 పత్రాలు ● అన్నింటిలోనూ ఔషధ గుణాలు



వివిధ పత్రాలతో పూజలు అందుకుంటున్న వినాయక విగ్రహం



వినాయకుని పూజకు వినియోగించే పలు రకాల పత్రాలు

భైంసా : దేవతల్లో ప్రథమ పూజలందుకునేది వినాయకుడే. గణపతి పూజల్లో వినియోగించే పత్రాలన్నీ ఔషధ గుణాలు కలిగినవే. కరిముఖున్ని భక్తులు 21 రకాల పత్రాలతో కొలవడం ఆనవాయతీ. సహజంగా వినాయక చవితికి రెండు, మూడు రోజుల ముందు నుంచే పత్రాల సేకరణకు భక్తులు సిద్ధమవుతారు. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించే పూజల్లో వినియోగించే పత్రాలు, అందులోని ఔషధ గుణాలు ఒక్కసారి తెలుసుకుందాం..

- **గరిక :** గ్రామీణ ప్రాంతాల్లో గరిక ఎక్కువగా లభిస్తుంది. అష్టోత్తర శతనామాలతో విఘ్నేశ్వర పూజచేసిన మరుసటి రోజు ఆ గరిక మొదళ్లను తుంచి వాటిని వేయించి, పిల్లలకు తినిపిస్తే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- **జిల్లేడు :** జిల్లేడును అర్కపత్రం అని కూడా అన్నారు. 41 రోజులు తెల్ల జిల్లేడుతో పూజలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయి. జిల్లేడు పాము, తేలు విషాలను హరిస్తుంది.
- **మాచి పత్రం :** దీని కాషాయం దద్దుర్లను తగ్గిస్తుంది. తల నొప్పులు, వాతాన్ని నివారిస్తుంది.
- **బృహతీ పత్రం :** దీనిని వాకుడాకు అంటారు. ఒక రకమైన ముళ్ల చెట్టు. శ్లేష్మం, క్షయం, ఉబ్బసం, దగ్గును తగ్గిస్తుంది.
- **బిల్వ పత్రం :** దీన్ని మారేడు, బిలిబిత్తిరి అనే పేర్లతో పిలుస్తారు. బిల్వ పత్రం త్రిదళం శివుడికి ప్రీతి పాత్రమైంది. దీని పండ్ల గుజ్జు బంక విరోచనాలను తగ్గిస్తుంది.
- **దుద్దూర పత్రం :** దీనిని ఉమ్మెత్త ఆకు అంటారు. నల్ల ఉమ్మెత్త చాలా శ్రేష్ఠమైంది. వీటి ఆకులకు ఆముదం రాసి దీపపు సెగ చూపి గడ్డలపై రుద్దితే అందులోని చీము కారిపోతుంది. లైంగిక పరమైన వ్యాధులనూ నివారిస్తుంది.
- **బదిరీ పత్రం :** దీనికి రేగి ఆకు అంటారు. జీర్ణకోశ వ్యాధులను నివారిస్తుంది. రక్త దోషాలను హరిస్తుంది.
- **ఆపామార్గ పత్రం :** దీనిని ఉత్తరేణి అంటారు. పంటి జబ్బులకు మంచి మందుగా పనిచేస్తుంది.
- **తులసీ పత్రం :** జీర్ణ వ్యాధులను తగ్గిస్తుంది.
- **చూత పత్రం :** దీన్ని మామిడాకు అంటాం. మేహ కారపు మంటలను, రక్త అతిసారం తొలగిస్తుంది.
- **కర వీర పత్రం :** గన్నేరు ఆకు అంటారు. కణతులను కరిగిస్తుంది. జంతు విషాలను విరగ్గొడుతుంది.
- **విష్ణు క్రాంత :** ఇది ఒక రకమైన గడ్డి. నేలపై పాకుతూ విస్తారంగా పెరుగుతుంది. కాషాయం పైత్య జ్వరాలకు, రొమ్ము పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గుతుంది.
- **దాడిమీ పత్రం :** దీన్ని దానిమ్మ ఆకు అంటారు. నీళ్ల విరోచనాలు, నోటిపూత, జీర్ణకోశ వ్యాధుల నివారణకు వాడుతారు.
- **దేవదారు పత్రం :** వీటి ఆకులతో కాచిన తైలం కళ్లకు చలువ చేస్తుంది.
- **మరువక పత్రం :** మరువం అంటారు. జీర్ణశక్తిని పెంపొందించి ఆకలిని పుట్టిస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది.
- **సింధూర పత్రం :** వావిలాకు అటారు. దీని కాషాయం జ్వరాలు, కీళ్ల నొప్పుల తగ్గుదలకు ఉపయోగిస్తారు.
- **జాజి ఆకులు :** వాతం, పైత్యం, నోటి పూత, చర్మరోగాలు, గవద బిళ్లల నివారణకు వాడుతారు.
- **గండకీ పత్రం :** కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లోనే దొరుకుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.
- **శమీపత్రం :** దీనినే జమ్మి ఆకు అంటారు. కపాన్ని హరిస్తుంది. కుష్టు వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది.
- **అశ్వత్థ పత్రం :** దీనిని రావి ఆకు అంటారు. జ్వరాలు, నోటి పూత, ఆస్తమాను తగ్గిస్తుంది.
- **అర్జున పత్రం :** దీన్ని మద్ది ఆకు అంటారు. మలాశయ దోషాలకు మందుగా ఉపకరిస్తుంది.

ఆధ్యాత్మికం

మకరతోరణం వెనుక మర్మమిదే..

- వంశీకృష్ణ శర్మ, గణపతి ఆలయం పూజారి



నస్పూర్ : దేవాలయాల్లో ద్వారతోరణం మధ్యభాగాన కనుగుడ్లు ముందుకు చొచ్చుకు వచ్చిన ఒక రాక్షసముఖం కనిపిస్తుంది. దానికే మకరతోరణమని పేరు. ఇందుకు సంబంధించి పురాణాల్లో ఒక కథ ఉన్నది. పూర్వం కీర్తీముఖుడనే రాక్షసుడు బ్రహ్మను మెప్పించి అనేక వరాలను పొంది సమస్త భువనాలను, సంపదలను సొంతం చేసుకున్నాడు. చివరకు నారదుని ప్రేరణతో పరమశివుడి పత్ని అయిన జగన్మాతను పొందాలని ఆశపడ్డాడు. రాక్షసుడిపై ఆగ్రహంతో రగిలిపోయిన మహేశ్వరుడు, అగ్నిని సృష్టించి, కీర్తిముఖుడిని మింగివేయమని ఆజ్ఞాపిస్తాడు. ఆ అగ్ని లోకాలన్నింటినీ భస్మం చేస్తూ, రాక్షసున్ని వెంబడిస్తుంది. అలా లోకాలన్నీ తిరుగుతూ పరమశివుడి శరణు కోరాడు. భక్తవశంకరుడైన ఆయన, రాక్షసున్ని కాపాడేందుకు అగ్నిజ్వాలను ఉపసంహరించి, తన నుదుట మూడో కన్నుగా ధరించాడు. ఆ తర్వాత కీర్తిముఖుడు తనకు తట్టుకోలేనంత ఆకలి వేస్తున్నదనీ, తినడానికి ఏదైనా ఆహారం చూపమని మహాదేవున్ని కోరాడు. యుక్తిగా శివుడు 'నిన్ను నీవే తిను' మని చెప్పాడు. దీంతో మొసలి రూపం ధరించిన కీర్తిముఖుడు తోక భాగం నుంచి మింగడం మొదలుపెట్టాడు. కంఠం వరకూ తిని, మిగిలిన భాగం ఎలా తినాలో తెలియక, ఆకలి తీరక శివున్ని ప్రార్థించాడు. దీంతో ఆ దేవదేవుడు, 'నీవు ఈనాటి నుంచి సమస్త దేవాలయాల్లో తోరణ అగ్రభాగాన్ని అలంకరించి, దైవ దర్శనానికి ముందు వారిలోని దుష్ట ఆలోచనలు, అహంకారాన్ని తింటూ ఉండు..' అని సెలవిచ్చాడు. అలా నాటి నుంచి కీర్తీముఖుడు దేవలాయాల్లో తోరణ మధ్యభాగాన్ని అలంకరించి, తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాడు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సీఆర్‌పీలను రెగ్యులరైజ్ చేయాలి

- దూట సత్యం, మంచిర్యాల జిల్లా సీఆర్‌పీల అసోసియేషన్ నాయకుడు



మందమర్రి : కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులైన క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్(సీఆర్‌పీలు) గత ఐదేళ్లుగా శ్రమదోపిడీకి గురవుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయడం లేదు. అరకొర జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. ఒక్కో సీఆర్‌పీ తన క్లస్టర్ పరిధిలోని 20 పాఠశాలు సందర్శించి మధ్యాహ్నభోజనాన్ని పర్యవేక్షించాల్సి ఉంటుంది. స్కూల్ కాంప్లెక్స్‌లకు, మండల విద్యావనరుల కేంద్రానికి అనుసంధానకర్తలుగా విధులు నిర్వహిస్తున్నాం. ఏకోపాధ్యా పాఠశాలల్లో టీచర్ సెలవుపై వెళ్లినప్పుడు పాఠాలు బోధిస్తున్నాం. ఇంకా అనేక సమావేశాలకు, కాన్ఫరెన్సులకు హాజరవుతున్నాం. మారుమూల గ్రామాల్లో కనీస రవాణా సౌకర్యంలేని చోట పనిచేస్తున్నాం. ప్రభుత్వం రవాణా భత్యం కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా పని భారం మోస్తున్న మమ్ములను విస్మరించడం సరైంది కాదు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ పద్ధతికి స్వస్తి చెప్పి, మా అందరినీ రెగ్యులరైజ్ చేయాలి. లేదంటే దశలవారీగా ఉద్యమిస్తాం.

తమ్ముడిని కత్తితో పొడిచిన అన్న

ఖానాపూర్‌రూరల్: మండలంలోని రాజురా గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్యవాకిలి విషయమై గొడవ జరగడంతో అన్న హరిలాల్ తన తమ్ముడు గోపిచంద్‌ను కత్తితో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన గోపీచంద్‌ను నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి ఇండ్లు ఎదురెదురుగా ఉండడంతో ఇంటి వాకిలి విషయమై గొడవ జరిగింది. దీంతో అన్న ఇంట్లో ఉన్న కత్తితో ఈ దారుణానికి ఒడిగట్టాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెంబి ఎస్ఐ సంజీత్ తెలిపారు.

అతిసారతో బాలుడి మృతి

నార్నూర్: కొత్తపల్లి(హెచ్)కు చెందిన చిన్నారి రాథోడ్ నితేష్ (2) విరేచనాలు, జ్వరంతో కూడా బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. సోమవారం నితేష్‌ను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడి వైద్యులు ఉట్నూర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఉట్నూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించినా ఫలితం లేకపోయిందని తల్లిదండ్రులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

ఇచ్చోడ: గుర్తుతెలియని వికలాంగుడొకరు మండల కేంద్రంలో గల అయ్యప్ప మందిరం ప్రాంతంలో ఉరివేసుకున్నాడు. ఈ ఘటన జరిగి దాదాపు పదిహేను రోజులు గడిచిన తర్వాత బయటపడింది. 50 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఆ వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందని ఎస్సై డి.మోహన్ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తాండ్ర ఆకులు తిని 40 మేకల మృతి

సిరికొండ: మండలంలోని రిమ్మ అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం తాండ్ర చెట్టు ఆకులు తిన్న 40 మేకలు మృతి చెందాయి. రిమ్మ గ్రామానికి చెందిన సిడాం దేవ్‌రావ్‌కు చెందిన 9 మేకలు, మేస్రం పక్రుబాయి 21, పెందూర్ మారుతి, మహదు, బండులకు ఒక్కొక్క మేక, సీతారాంనకు చెందిన 3 మేకలు ఈ ఘటనలో మృతి చెందాయి. మేకల కాపరి అడవికి తీసుకెళ్లి మేపుతుండగా అక్కడ పడి ఉన్న తండ్ర చెట్టు ఆకును తిన్నాయి. ఇందులో నుంచి 40 మేకలు అక్కడక్కడ పడి మృతి చెందగా మరికొన్ని విషమ పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న సిరికొండకు చెందిన పశు వైద్యాధికారుల బృందం రిమ్మ గ్రామానికి చేరుకుంది. ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న మేకలకు చికిత్స ప్రారం భించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని పశువుల కాపరులు కోరుతున్నారు.

భీంపూర్‌లో ప్రబలుతున్న వ్యాధులు

- కాళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వివిధ గ్రామాల ప్రజలు
- తాగునీరే కారణమంటున్న బాధితులు



భీంపూర్ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన నారాయణ

తాంసి: భీంపూర్ మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు వ్యాధుల బారిన పడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు వాతావరణంలో వస్తున్న మార్పులు కొంత కారణమైనా.. కలుషిత తాగునీరే కారణమని బాధితులు వాపోతున్నారు. అనేక మంది కాళ్లు, కీళ్ల నొప్పులతో తీవ్రంగా బాధపడుతున్నారు. మండల కేంద్రమైన భీంపూర్‌లో కూడా పదుల సంఖ్యలో ప్రజలు మంచానపడ్డారు. దాదాపు ఐదు రోజుల నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడడంతో ఈ నొప్పులు మరింత ఎక్కువగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. కొన్ని గ్రామాలలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. నివాస ప్రాంతాల్లో పెంట కుప్పలు పేరుకుపోయి దోమల బెడద తీవ్రంగా ఉంది. దీని వల్ల కూడా వ్యాధులు వ్యాపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. మంగళవారం ఆయా గ్రామాలకు చెందిన పలువురు భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి చికిత్సలు చేయించుకుంటున్నారు. వాస్తవానికి వ్యాధులు ప్రబలినట్లయితే వెంటనే ఆయా ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంటుంది. కాని వైద్య సిబ్బంది మాత్రం అలాంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు రోగులు వాపోతున్నారు. అష్టకష్టాలు పడి ఆరోగ్య కేంద్రంకు వెళ్తునప్పటికి సరైన రీతిలో వైద్య సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజు ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో పాటు వైద్యాదికారి ఉంటున్నా.. సరైన సేవలు అందడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న పిల్లలకు సైతం రోగాల బారిన పడుతున్నారని మండల వాసులు వాపోతున్నారు. అర్లి గ్రామంలో కూడా ఎక్కడ పడితే అక్కడ పెంట కుప్పలు, మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దీనికి తోడు బోర్ల పక్కనే మురికి నీరు నిల్వ ఉంటోందని, దీంతో తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో స్పందించి పారిశుధ్య మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా వైద్య సిబ్బంది ఆయా గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులను సకాలంలో నివారించాలని మండల వాసులు కోరుతున్నారు. దీనిపై భీంపూర్ వైద్యాధికారిని వివరణ కోరేందుకు 'ఆంధ్రజ్యోతి' చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఉపాధికోసం దుబాయ్ వెళ్లి..

నిర్జీవంగా స్వగ్రామానికి



మృతదేహాన్ని తీసుకువస్తున్న సాయేందర్ (ఇన్‌సెట్‌లో) మృతి చెందిన పోసులు (ఫైల్)

లక్ష్మణచాంద : దుబాయ్‌లో అనారోగ్యంతో మృతి చెందిన ఉడుత పోసులు (58) మృతదేహం మంగళవారం మల్లాపూర్ గ్రామానికి చేరుకుంది. అస్వస్థతకు గురైన పోసులును ఈ నెల 15వ తేదీన దుబాయ్‌లోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే అతడి పరిస్థితి విషమించి అదేరోజు మృతి చెందిన సంఘటన తెలిసిందే. వారం రోజులుగా మృతదేహం కోసం ఎదురు చూస్తూ విలపిస్తున్న కుటుంబ సభ్యులు మంగళవారం పోసులు మృతదేహన్ని చూసి భోరున విలపించారు. తెలంగాణ వలస కార్మికుడు పొతుగంటి సాయేందర్ చొరవతో మృతదేహాన్ని తీసుకువచ్చారు. మంగళవారం కుటుంబ సభ్యులు పోసులుకు అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య సాయవ్వ, కుమార్తె ముత్తవ్వ, కుమారుడు భీంరాజ్ ఉన్నారని గ్రామస్థులు తెలిపారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

బాసర ఆలయ మూడో పూజారిపై వేటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బాసర: బాసర సరస్వతీ ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని అనధికారికంగా తీసుకెళ్లి నల్గొండ జిల్లా దేవరకొండ పాఠశాలలో పూజలు నిర్వహించిన ఘటనలో మూడో పూజారిపై దేవాదాయ శాఖ అధికారులు వేటువేశారు. ఇప్పటికే ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్, మరో పండితుడు ప్రణవ్‌కుమార్‌లను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత దేవరకొండ పూజలో ఇద్దరు ఆలయ పండితులు మాత్రమే పాల్గొన్నారని భావించి వారిపైనే చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత మూడవ పూజారి పాత్రపై 'ఆంధ్రజ్యోతి'తో 'ఇద్దరు కాదు.. ముగ్గురు పండితులు' అనే కథనం రావడంతో ఆలయ అధికారులు స్పందించారు. దీనిపై విచారణ జరిపి దేవాదాయ శాఖ కమిషనర్‌కు నివేదికను పంపారు. దీంతో మూడో పూజారి విశ్వజిత్‌ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు సోమవారం బాసర దేవస్థానానికి ఉత్తర్వులు అందాయి. విశ్వజిత్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి మంగళవారం విలేకరులకు వివరించారు.

'పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతుల ఆత్మహత్య'



మాట్లాడుతున్న భుజంగ్‌రావ్

ఇచ్చోడ: పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని మానవ హక్కుల వేదిక పేర్కొంది. మంగళవారం వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగరావ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి ముసుగులో ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఓ వైపు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పాట పడుతున్నారన్నారు. నేటి పాలకుల మూలంగా ఆదివాసులు జీవించలేని పరిస్థితి నెలకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రాష్ట్రం, కొత్త పాలకులు వచ్చినా ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగానే ఉందన్నారు. ఆదివాసీల కోసం రాజ్యాంగ కల్పించిన భద్రత, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు నిరుపయోగంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులు హరించుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకం దుర్వినియోగం కావడానికి, నిరుపేద ప్రజలకు చేరకుండా అడ్డుగోడగా నిలుస్తుంది పాలక పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో నవ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేయడానికి సన్నద్ధం ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఏవోపై విచారణకువస్తే ఏడీఏపై

ఫిర్యాదు చేసిన రైతు నాయకులు

బోథ్: బోథ్ మండల ఏవోగా పని చేస్తున్న భాస్కర్‌పై కొంత మంది వ్యాపారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఏడీఏ (జిల్లా అధికారి) రమేష్ మంగళవారం విచారణ చేపట్టారు. అయితే ఏవో వల్ల ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా? వేధింపులకు గురి చేస్తున్నారా? అంటూ విచారణకు వచ్చిన అధికారి వ్యాపారులను ప్రశ్నించారు. అయితే ఏవో వల్ల తమకు ఎలాంటి ఇబ్బంది లేవని ఆయన ఎప్పుడు ఏనాడు తమను ఇబ్బందులకు గురి చేయలేదంటూ వ్యాపారులు లిఖిత పూర్వకంగా విచారణ అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. కాగా ఏడీఏ సురేఖపై విచారణాధికారికి పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. ఆయన తమకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఏదైనా విషయం అడిగేందుకు వెళ్తే ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'మీకేందుకు?..' అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని చింతలబోరి గ్రామానికి చెందిన రైతు విష్ణుకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినోద్‌కుమార్ విచారణ అధికారికి ఏడీఏపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో తాము సోలార్ కంచెను సబ్సిడీ పై తీసుకున్నామని యేడాదిలోనే కంచె చెడి పోతే ఈవిషయాన్ని ఏడీఏ దృష్టికి తీసుకెళ్తే తమకు ఏమి తెలియదని ఈ విషయంలో తమను ఏమీ అడుగ వద్దంటు ఆమె మండిపడుతున్నారని వాపోయారు. పలుమార్లు కార్యాలయానికి వెళ్లిన ఏడీఏ అందుబాటులో ఉండడం లేరని వారు విచారణ అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన విచారణ అధికారి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తామని పేర్కొన్నారు.

నేడు సోనాలలో బీజేపీ సమావేశం

బోథ్: మండలంలోని సోనాల గ్రామంలో బుధవారం బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల గంగారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడానికి భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని కార్యకర్తలందరు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

కరత్వాడ ప్రాజెక్టుకు జలకళ

బోథ్: మండలంలోని కరత్వాడ జలపాతానికి జలకళ వచ్చి పడింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జలపాతం నిండగా నీళ్ల రావడంతో అలుగుపై నుంచి నీరు జాలువారుతుండడంతో జలకళ వచ్చి పడింది. అలుగుపై నుంచి నీరు కిందికి రావడంతో పర్యాటకులు చూసేందుకు తరలివస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాజెక్టు నీటి మట్టం పూర్తి స్థాయిలో నిండింది.


అలుగుపైనుంచి ప్రవహిస్తున్న నీరు

ముగిసిన శ్రావణమాస కార్యక్రమాలు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని రామాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెల రోజుల పాటు నిర్వహించిన భజనా కార్యక్రమాలు మంగళశారం తెల్లవారుతో ముగిసి పోయాయి. భజన కార్యక్రమాలను నిర్వహించిన భక్తులను, భజన మండలి సభ్యులను ఆలయ కమిటీ అధ్యక్షుడు తుల నారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.రమణ, ఆలయ కార్యదర్శి రమేష్, కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్, శ్రీనివాస్, సదానందం, ఆర్.ప్రకాశ్, శ్రీధర్, వీడీసీ చైర్మన్ కె.మురళీధర్, నాయకులు సుభాష్, సూర్య, ఆర్.దామోదర్, ఎ.గంగాధర, ఆలయ పూజారి అఖిలేష్‌లు పాల్గొన్నారు.

మోతాదుకు మించి మందులు వాడొద్దు

తాంసి: పంటలపై మోతాదుకు మించి మందులు వాడినట్లయితే ఎలాంటి ఫలితం ఉండదని, ఈ విషయాన్ని ప్రతి రైతు గమనించాలని ఏవో రవీందర్ అన్నారు. మంగళవారం తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల పంట పొలాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం పంటలకు సోకుతున్న ముడత, రసం పీల్చు, తెల్ల, పచ్చదోమ తెగుళ్ల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కెట్‌లో దొరికే విచ్చల విడి మందులను వాడకుండా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు ఎంపిక చేసిన మందులనే వాడాలన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు వేప నూనెతో కూడిన మందులను పిచికారి చేయాలన్నారు..

బండల్‌నాగాపూర్‌లో వైద్య శిబిరం

తాంసి: మండలంలోని బండల్‌నాగాపూర్ గ్రామంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ముందుగా మీజల్స్ రూబెల్లా టీకాలను వేశారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతు వ్యాధులు సోకిన వారికి చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనితవెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ: మీజల్స్ రూబెల్లా టీకాలను మండలంలోని కుమారి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, హెచ్ఈవో హరికుమార్‌గౌడ్, సూపర్‌వైజర్ ఎలిజబెత్ రాణి, ఏఎన్ఎం సుజాత, ఉప సర్పంచ్ రాజుయాదవ్‌లు పాల్గొన్నారు.

టీజేఏసీ ఆధ్వర్యంలో కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో సెమినార్

బోథ్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వ పాలనపై టీ జే ఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన టీజేఏసీ ఆదిలాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ రావుల శంకర్ పాల్గొన్నారు. సెమినార్‌లో ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్ర టీజేఏసీ చైర్మన్ కోదండరాంతో పాటు స్వామిఅగ్నివేష్, సామాజిక కార్యకర్త ప్రశాంత్ భూషణ్, డా.అవర్షలు సమావేశంలో ప్రసంగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ దుర్గం రాజేశ్వర్, కన్వీనర్ దర్శనం దేవేందర్, జిల్లా కో-ఆర్డినేటర్ బాల శంకర్‌కృష్ణ, సామల ప్రశాంత్, టీవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ గోవర్ధన్, ప్రవీన్ కుమార్, గుడిహత్నూర్ జేఏసీ చైర్మన్ జుగ్నక్ హ న్మంతులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టి ఎడ్ల పొలాల అమావాస్య

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో ప్రతీ సంవత్సరం పొలాల అమావాస్య తదుపరి రోజు జరిగే మట్టి ఎడ్ల పొలాల పండుగను రైతులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంతట ఒక్క రోజు పొలాల పండుగ ఉంటే బజార్‌హత్నూర్ గ్రామంలో మాత్రం రెండు రోజులు నిర్వహిస్తారు. మట్టితో, కర్రతో చేసిన ఎద్దులను, నాగలిని, రైతు ప్రతిమలను పొలాల పండుగ రోజు రంగులు వేసి ఇంట్లో పూజించి అంజనేయ స్వామి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేయించి పూజలు చేయించారు. సర్పంచ్ పర్వసాయ న్న ఆలయ ప్రవేశ ద్వారంకు కట్టిన తోరణంను తెంచే కార్యక్రమంతో పొలాల అమావాస్య పండుగ ముగిసింది.

పత్తి పంటకు విల్ట్ వ్యాధి

- వెయ్యి ఎకరాల్లో, రూ.8 కోట్ల మేర పత్తి పంటలకు నష్టం..
- ఆందోళనలో రైతాంగం

బోథ్: గత రెండు రోజుల పాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం వల్ల మండలంలోని మర్లపెల్లి, బాబెర, చింతగూడ, నిగిని, కుచులాపూర్, ధన్నోర్, కౌట గ్రామాల పరిసరాల్లో విల్ట్ వ్యాధి సోకి పత్తి పంటకు తీవ్రమైన నష్టం సంభవించింది. దాదాపు వెయ్యి ఎకరాల్లో పత్తి పంటకు తీవ్ర నష్టం సంభవించింది. దీంతో దాదాపు రూ.8 కోట్ల మేరకు రైతులు నష్టపోయారు. ఆకస్మికంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో తీవ్రమైన వర్షాలు పడ్డాయని, ఆ వెంటనే ఈదురుగాలుల ప్రభావం వల్ల విల్ట్ వ్యాధి పత్తి పంటకు సోకింది. ఎకరాలకు ఎకరాలు గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి పంట విల్ట్ వ్యాధి బారిన పడటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పూత కాత దశలో ఉన్న పత్తి ఊహించని రీతిలో వ్యాధి బారిన పడటంతో రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. తీవ్రమైన వర్షాల వల్ల గ్రామాల సమీపంలోని వాగులు పొంగడం తో దాదాపు 500 ఎకరాల్లో సోయాబీన్, పత్తి పంటలకు నష్టం సంభవించడంతో పాటు విల్ట్ వ్యాధి ప్రభావం కనిపించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంటకు విల్ట్ వ్యాధి సోకడంతో అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు మంచికే అయినా తాము నివారణ చర్యలు చేపట్టాలంటే తలకుమించిన భారమవుతుందని మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు వాపోతున్నారు. ఎకరాలకు ఎకర్రాజీ పంట విల్ట్ బారిన పడితే నివారణ సాధ్యమయ్యే పని కాదని వా రైతులు వాపోతున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో నష్ట పోయిన పంటలకు సర్వే నిర్వహించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


విల్ట్ వ్యాధి సోకిన పత్తి చేను

ప్రభుత్వమే ఆదుకోవాలి..

విల్ట్ వ్యాధి బారిన తమ ప్రాంతంలో దాదాపు 700 ఎకరాల్లో పత్తి పంటకు నష్టం సంభవించింది. పంటలు విల్ట్ వ్యాధి సోకడంతో పంట నష్ట పోయే ప్రమాదముంది. ప్రకృతి వైపరిత్యాల వల్ల పంట నష్ట పోతే బ్యాంకులు పరిహారం ఇస్తామని బీమా డబ్బులు తీసు కున్నారని, అధికారులు తక్షణమే స్పందించి సర్వేలు చేయించి పంటల బీమా ద్వారా పరిహారం అందించాలి.

- సంజీవ్, మర్లపెల్లి రైతు

ఆందోళన చెందవద్దు..

నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ తరుపున పరిశీలిస్తున్నాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తాం. వ్యాధి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్, మ్యాం కోజెబ్, బారిస్టర్ పౌడర్‌ను కలిపి పత్తి మొక్క మొదట్లో మందు కలిపిన నీటిని పోయాలి. రైతులు ఆందోళన చెందకుండా పంట రక్షణ కోసం చర్యలు చేపట్టాలి.

- ఏవో భాస్కర్

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

బోథ్: ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను మంగళవారం వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త సుదాన్సు పంటలను పరిశీలించారు. ఆయనతో పాటు ఏడీఏ సురేఖలు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో పంటలను పరిశీలించారు. ఆకస్మిక వర్షాల వల్ల విల్ట్ వ్యాధి సోకిందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. అయితే వాతావరణం మార్పుల వల్ల జరిగే ఈ వ్యాధి నివారణకు గాను పత్తికి నష్టం వాటిల్లకుండా కాపర్ అక్సిక్లోరైడ్ లేదా మ్యాంకోజైన్ బారిస్టాన్ పౌడర్‌ను నీటిలో కలిపి మొక్క మొదట్లో పోయాలని సూచించారు. దీంతో పంటలు తెగుళ్ల నుంచి కాపాడుకునే వీలుందని సూచించారు.


కుచులాపూర్‌లో పంటను పరిశీలిస్తున్న దృశ్యం

నేరడిగొండలో..

నేరడిగొండ: వర్షాల వల్ల పత్తి పంటకు పారమిల్ట్ తెగులు సోకడంతో మండలంలోని వెంకటాపూర్, వాగ్దారి, మాదాపూర్ గ్రామాల్లో గల పంట క్షేత్రాలను మంగళవారం ఏరువాక శాస్త్రవేత్త సుదాన్సు పరిశీలించారు. దీని నివారణకు కాపారాక్సి క్లోరైడ్ 600 గ్రాములు, ప్లాంటామెసిన్ 20 గ్రామ, రెండ వందల లీటర్ల నీటిలో కలిపి మొదళ్లకు పిచికారి చేయాలి. వారం దాటిన తర్వాత కార్బండిజం, మెంకోజం 400 గ్రాములను 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేసుకుంటే ఈ తెగుళ్ల తొలగి పోతాయన్నారు. 13045 లేదా 19.19.19 మందును కిలోన్నర లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేందర్, ఏఈవోలు వెంకటేష్, వసంత, సంకీర్తన, రైతులు పాల్గొన్నారు.

పనులను వేగవంతంగా పూర్తి చేయండి: ఎమ్మెల్యే

బోథ్: నియోజక వర్గం పరిధిలోని పంచాయ తీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన స్వగృహంలో పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంజూరైన పనులు ఏ మేరకు పూర్తి చేశారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణంపై వివరాలను సంబంధిత డీఈ ఆనంద్‌కుమార్, శివరాంలను అడిగి తెలుసుకున్నారు. పనులు పెండింగ్‌లో ఉంచవద్దని సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పీఆర్ ఏఈలు పాల్గొన్నారు.

అన్ని వార్డుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

ఆదిలాబాద్ టౌన్: మావల గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల సర్వతోముఖా భివృద్ధికే కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరె రాజన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ నియోజకవర్గంలోని మావల పంచాయతీలోని కేఆర్‌కే కాలనీలో నిర్మిస్తున్న రోడ్డు పనులను సర్పంచ్ ఉమ్మం రఘుపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి జోగు రామన్న ప్రోత్సాహంతో పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.15 కోట్లతో సీసీరోడ్లు, మురికి కాలువలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కేఆర్‌కే కాలనీ ఏర్పడి 13 సంవత్సరాలు గడుస్తున్నా గత పాలకుల వల్ల కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాలనీలో సమస్యలను మార్నింగ్ వాక్ ద్వారా తెలుసుకున్న మంత్రి రామన్న కాలనీ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోగు ఫౌండేషన్ చైర్మన్ జోగు ప్రేమేందర్, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్, ఎంపీటీసీ సంతోష్, ఉమాకాంత్‌రెడ్డి, వార్డు సభ్యులు ముబారక్, సంజీవ్, నాగరాజ్‌గౌడ్, లింగన్న, సురేందర్, పలువురు టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదవాలి

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

బోథ్: విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదవాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కోరారు. మంగళవారం బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరే విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయిలోనే పై చదువులకు మెట్టుగా భావించాలన్నారు. ఇంటర్ విద్యా విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమైందన్నారు. ఇంటర్ చదివే సమయంలో విద్యార్థులు చదువులపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో ఉంటారన్నారు. ఉన్నత లక్ష్యాలతో చదవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇంటర్ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలన్నారు. డీఐఈవో నాగేందర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్ చదువు కీలకమైన గట్టమన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ రుక్మన్‌సింగ్, సొనాల ఎంపీటీసీ రాథోడ్ రాయల్, టీఆర్ఎస్ నాయకులు జగన్‌రెడ్డి, గంగుల మల్లేష్, సోలంకి సత్యనారాయణ, రిటైర్డు ఉపాధ్యాయులు దేవ్ రావులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి ఆదిలాబాద్
5
ఆదిలాబాద్ । బుధవారం 23 ఆగస్టు 2017
ఆదిలాబాద్ అర్బన్ । ఆదిలాబాద్ రూరల్ । మావల । బేల । జైనథ్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్‌కింద మంజూరైన రూ.60వేల చెక్కును అందజేశారు. మంత్రి జోగు రామన్న చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడికి అందజేస్తూ వాటిని వైద్యం కోసం వినియోగించుకోవాలని జోగు ఫౌండేషన్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో చాలా మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులు మంత్రి చొరవతో మంజూరైనట్లు తెలిపారు. రవీంద్రనగర్ కాలనీకి చెందిన టీసుమ కుటుంబానికి ఈ చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఇందులో వార్డు కౌన్సిలర్ గంగ్రత్ రాజు తదితరులున్నారు.

నత్తనడకన అదనపు గదుల నిర్మాణం

● పత్తాలేని కాంట్రాక్టర్.. పట్టించుకోని అధికారులు ● చెట్ల కిందే కొనసాగుతున్న విద్యార్థుల చదువులు



నిర్మాణంలో ఉన్న కజ్జర్ల పాఠశాల భవనం


చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులు

తలమడుగు: విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నప్పటికీ కొంత మంది అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు కనీసం చదువుకోవడానికి తరగతి గదులు లేక చెట్ల కిందనే చదువులను సాగదీస్తున్నారు. ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసినప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో ఆదనపు గదుల నిర్మాణపు పనులు నత్తనడకన సాగుతున్నాయి. పూర్తి వివరాల ప్రకారం మండలంలోని కజ్జర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అదనపు గదుల నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం ఆర్‌వీఎం నిధుల ద్వారా రూ. 29 లక్షలతో ఆదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ నిర్మాణ పనులు మూడు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు గదుల కొరతతో చెట్ల కిందనే చదువులను కొనసాగించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చెట్ల కిందనే చదువులను సాగిస్తున్నారు. ఈ విషయమై గ్రామస్తులు సంబంధిత శాఖ అధికారులకు భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదనపు గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయకపోతే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. కాగా అదనపు గదుల నిర్మాణపు పనుల్లో నాణ్యత ప్రమాణాలు సైతం సక్రమంగా చేపట్టలేదని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులను చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి కజ్జర్ల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులు సంరక్షణ చర్యలు చేపట్టాలి

బజార్‌హత్నూర్: వర్షాలకు వడలి పోయి దెబ్బతిన్న పత్తి పంటను కాపాడుకోవడానికి రైతులు వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో ప్రమోద్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని దేగామ, జాతర్ల, పిప్రి, వర్తమన్నూర్, భోస్రా గ్రామ శివారులోని పత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రమేష్, కృష్ణపాల్, రాము, రాజేశ్వర్, భోజన్న పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ: పత్తి పంటలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారిని సాగరిక అన్నారు. మంగళవారం మండలంలోని రైతుల పత్తి, సోయా పంటలను పరిశీలించారు. పత్తి పంట వ్యాధుల బారిన పడకుండా పత్తి చేనులో వర్షపు నీరు నిల్వకుండా పత్తి చేనులోంచి కాలువలు తీయాలన్నారు. రైతులు పత్తి పంటను, సోయా పంటను ఎప్పటికప్పుడు పరిశీలించి, రక్షించుకోవాలన్నారు..

'బంగారు తెలంగాణకు విద్యార్థులు భాగస్వాములు కావాలి'

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదులో విద్యార్థులు పాల్గొని బంగారు తెలంగాణ సాధనకు భాగస్వాములు కావాలని తెలంగాణ జాగృతి రాష్ట్రకన్వీనర్ పసుల శరత్ అన్నారు. మంగళవారం స్థానిక విద్యార్థి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్‌రావు, సభ్యులు గంట ప్రమోద్, చెన్న సాయికృష్ణ, సాయి, కార్తీక్, నాగరాజులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలని వినతి

బజార్‌హత్నూర్: మండలంలోని యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన గణనాథులను ప్రతిష్టించాలని మండల తహసీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాజేశ్వర్, యువ చైతన్య యూత్ సభ్యులు బత్తిని సుధాకర్, లక్ష్మణ్, సంతోష్, నగేష్, టింబు, శివ, విజేందర్, మణికంఠలు పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో పత్తి పంట ధ్వంసం

సిరికొండ: సిరికొండ శివారంలో గొర్ల రాజన్న, కాల్వ విలాస్‌లకు చెందిన చేలల్లో అడవి పందులు దాడి చేసి పత్తి, కంది పంటలను మంగళవారం ధ్వంసం చేశాయి. పత్తి కాయలను తుంచివేశాయి. మొక్కలను పీకి వేసి గుత్త కట్టు కట్టుకున్నాయి. రాత్రుల్లో కాలపాల కాస్తున్నా పంటలను నాశనం చేస్తూనే ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవి పందులను అరికట్టి తమపంటలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

27న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'చలో ఆదిలాబాద్'

సిరికొండ: భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నాబావుసాఠే 97వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు అన్నాబావుసాఠే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే నాందేవ్ మంగళవారం తెలిపారు. సిరికొండలో గోడపత్రులను విడుదల చేశారు. అన్నాబావుసాఠే చౌక్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెరిక రాజేశ్వర్, కొమ్ము కిరణ్, మండల ఇంచార్జీ గైక్వాడ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎంపీ గోడం నగేష్

బజార్‌హత్నూర్: మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పరిచి గ్రామాల అభివృద్ధి కృషి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని గిర్నూర్ గ్రామ సమీపంలో కనకదుర్గ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్‌బీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చోడ, బజార్‌హత్నూర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు, కడెం వాగు, అడిగామ వంతెనకు రూ.9.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మండలంలో మారుమూల గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నివేదిక పంపామని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిధులు మంజూరు చేస్తుందని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ. రమణ, మండల కన్వీనర్ నాణం రమణ, అల్కే గణేష్, భూమన్న, లక్కం రాములు, సర్పంచ్‌లు పర్వ సాయన్న, రేణుకశేఖరావు, రాజేశ్వర్, ఎంపీటీసీ నారాయణ, నాయకులు ఉత్తం, గవ్వల దేవేందర్, కుమార్, రాజు, ప్రకాష్, కొత్త శంకర్, నందు, బాలాజీ, సాయి చైతన్య, మణికంఠ పాల్గొన్నారు.


గిర్నూర్‌లో మొక్క నాటుతున్న ఎంపీ నగేష్

సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలి: ఎస్పీ


మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్లో ఆదిలాబాద్, ఉట్నూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ సమావేశమై బందోబస్తు నిర్వహించే పోలీసులు గణేష్ నవరాత్రుల్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు తమ విధుల్లో చురుకుగా ఉండి ఏ సమయంలోనైనా అప్రమత్తంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అలజడి సృష్టించే ఆస్కారం ఉన్నవారిపై షాడో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. నవరాత్రుల్లో సెక్టర్ల వారిగా బ్లూకోట్, రక్షక్ మొబైల్ పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. ముందస్తుగా అలజడి సృష్టించే రౌడీ షీటర్‌లను, అనుమానితులను మంచి పరివర్తన కల్గివుండాలని కోర్టు న్యాయాధికారి ఎదుట బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ ఎస్పీలు ఎ.లక్ష్మీనారాయణ, వేముల చంద్రప్రభు, కె.సీతారాములు, పట్టణ సీఐలు వీపూరి సురేష్, టి.స్వామి, కె.పురుషోత్తం, పోతారం శ్రీనివాస్, ఎస్.సతీష్‌కుమార్, గణపత్ జాదవ్, పట్టణ ఎస్ఐలు ఎన్.శ్రీనివాస్, ఎల్.రాజు, తిరుపతి, డి.మోహన్, కోల నరేష్, బి.శ్రీనివాస్, కృష్ణమూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ బి.వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలు అన్వర్ ఉల్ హఖ్, జి.రామన్న, సీసీ ఎం.పోతరాజులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ..

నేరడిగొండ: నేరడిగొండ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. నేరడిగొండ పోలీసు స్టేషన్‌ను మోడల్ పోలీసు స్టేషన్‌గా తీర్చిదిద్దే క్రమంలో పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ నెల 25 నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నందున ప్రజలు శాంతి యుతంగా జరుపుకోవాలని కోరారు. ఆయన వెంట డీఎస్పీ చంద్రప్రభు, ఎస్ఐ వెంకన్నలున్నారు.

ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఆదిలాబాద్ టౌన్: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ ప్రైవేట్ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ బ్యాంకు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ప్రభుత్వం తన వాటాను విక్రయిస్తూ ప్రవేటీకరణ దిశగా వెల్లడం సరైంది కాదని, దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకల్ కార్యదర్శి ధర్మేందర్ మాట్లాడుతూ బ్యాంకుల విలీనం వ్యతిరేకిస్తున్నామని, ఆస్తుల మాఫీలను వ్యతిరేకిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఉద్దేశ పూర్వక ఎగవేత దారులను శిక్షార్హులుగా ప్రకటించాలని డిమాండ్ ఆయన చేశారు. ప్రతి పాదిత ఎఫ్ఆర్ డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని డీఎస్‌టీ పేరుతో బ్యాంక్ చార్జీలను పెంచవద్దని అన్నారు. నోట్ల రద్దు సమయంలో బ్యాంకులు పెట్టిన ఖర్చులను ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంక్‌ల ప్రధాన కార్యదర్శి, ఉద్యోగ సిబ్బంది రాంకిషన్, రాజన్న, షఫీ, నూతన్, నవీన్, బాషా, అశోక్, మహేందర్, తదితరులున్నారు.



ధర్నా చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

నేడు ఉట్నూర్ మండల పరిషత్ సమావేశం

ఉట్నూర్ రూరల్ : ఈ నెల 23న ఉట్నూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీపీ విమల తెలిపారు. మంగళవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ మండల సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

‘జాగాయే మాతరి..’ పూజలు

- ఇళ్లల్లో వంటలు.. అడవుల్లో పూజలు, నైవేద్యాలు
- పలు గ్రామాల్లో సంప్రదాయం పాటించిన ఆదివాసీలు





మత్తడిగూడ గ్రామ పొలిమేర అడవిలో పూజలు చేసి, కట్టెలు వదలివేస్తున్న ఆదివాసీలు.. నైవేద్యాన్ని సిద్ధం చేస్తున్న గిరిజనులు

ఉట్నూర్: ఏజెన్సీలోని పలు గ్రామాల్లో ఆదివాసీ గిరిజనులు మంగళవారం జాగాయే మాతరి (ముసిల్దానా.. వెళ్లిపో..) అంటూ పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో గిరిజనులు అంటు వ్యాధుల బారిన పడకుండా శివబోడి పూజలను సంప్రదాయ బద్ధంగా భజనలు, కీర్తనలు చేస్తు పిల్లలతో గుర్రం కాళ్లు ఆడించారు. సోమవారం పొలాల పండుగ జరుపుకున్న అనంతరం అదే రోజు రాత్రి ప్రతీ గిరిజనుడు తమ ఇళ్లలో జగాయే మాతరి కోసం ప్రత్యేకంగా వంటలు చేయించారు. మంగళవారం తెల్లవారగానే గిరిజనులందరూ తమ గ్రామ పొలిమేరలకు వెళ్ళి కట్టెలు పట్టుకుని ‘ముసిల్దానా.. వెళ్లిపో..’ అంటూ అడవుల్లోకి చేరుకున్నారు. మండలంలోని మత్తడిగూడకు చెందిన ఆదివాసీ గిరిజనులు పటేల్ సిడాం శంభు ఆధ్వర్యంలో గ్రామ శివారులోని అడవిలోకి వెళ్ళి ఓ చెట్టు చుట్టూ కట్టెలు పడేశారు. అనంతరం జాగాయే మాతరి అంటూ తమ సంస్కృతీ సంప్రదాయాల్లో పూజలు చేశారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న వంటలను ఒక వస్త్రంపై కుప్పగా పోశారు. అన్నం, కూరలను కలిపి నైవేద్యం పెట్టారు. అనంతరం ఆకులలో అందరికి పంచి పెట్టి సామూహికంగా భుజించారు. ఇలా చేయడం వల్ల తమ గ్రామస్తులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఏడాది పొడవునా గిరిజనులందరు క్షేమంగా ఉంటారని శంభు వివరించారు. మండలంలోని బీర్సాయిపేట మోతిరాంగూడ, ఘన్‌పూర్, తేజాపూర్, హీరాపూర్ తదితర గ్రామాలలో కూడా ఆదివాసీ గిరిజనులు జాగాయే మాతరి పూజలు చేశారు. అనంతరం తమ తమ గ్రామాల్లో బడగ ఉత్సవాలను నిర్వహించుకున్నారు.

ఆదివాసీగూడెల్లో సంప్రదాయబద్ధంగా
బడగ సంబరాలు



ఔషధ మొక్కలను తీసుకెళ్తున్న ఆదివాసీలు

ఇంద్రవెల్లి: ఆదివాసీ గిరిజనులు మంగళవారం బడగ పండుగను సంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం తెల్లవారున ఆదివాసీ గ్రామపటేల్ ఆధ్వర్యంలో ప్రతీ ఇంటి నుంచి యజమాని, పిల్లలు పొలాల పండుగ రోజు తమ ఇంటి ముందు ఉంచిన మొదుగు కొమ్మలు వంటకాలను తీసుకువెళ్లారు. గ్రామ పొలిమేరల్లో శివవెన్ పూజలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి తమ ఆచారం ప్రకారం ఔషధ మొక్కలను తీసుకువచ్చారు.

గ్రామాలలో పొలాల పండుగ



ఎద్దులకు పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీ రమేష్

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మారుమూల గ్రామాలలో పొలాల సంబరాలను సోమవారం రాత్రి వరకు జరుపుకున్నారు. మంగళవారం ఉదయం కూడా పూజలు నిర్వహించారు. ఈ వర్షాకాలంలో తమకు వ్యాధులు ప్రభలకుండా నెల రోజుల పాటు మాంసం తినకుండా ఉపవాస దీక్షలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆయా గ్రామాలల్లోని కుల పెద్దలు పేర్కొన్నారు. బసవన్నలను సుందరంగా అలంకరించి ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. తమ వ్యవసాయం బసవన్నలపైనే ఆధారపడి ఉంటుందని, అవి తమ కుటుంబ సభ్యులని రైతులు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ బంధువులను కలుసుకొని పెద్దలకు పాదాభివందనాలు చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీ అని వారు పేర్కొన్నారు.

పకడ్బందీగా టీకాలు వేయించాలి: డాక్టర్ చేతన్



వివరాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్ డాక్టర్ చేతన్

ఇంద్రవెల్లి: తట్టు, రుబెల్లా నిర్మూలనకు చేపట్టిన ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ చేతన్ అన్నారు. మంగళవారం ఆయన ఇంద్రవెల్లి పబ్లిక్ స్కూల్, సన్‌షైన్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లందరికి టీకాలు వేయాలని సూచించారు సెప్టెంబర్ 25 వరకు నిర్దేశించిన లక్ష్యం పూర్తి కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జిల్లా పరిశీలకులు డాక్టర్ విక్రమ్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వాలి

- ఆదివాసీలపై అత్యాచారం ఘటనలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కనక సుగుణ



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కనక సుగుణ

ఉట్నూర్ రూరల్: ఆదివాసీ మహిళలపై సామూహిక అత్యాచార సంఘటనకు సంబంధించిన న్యాయ పోరాటాలపై ప్రభుత్వాలు మద్దతు ఇవ్వాలని ఆదివాసీ మహిళ సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కనక సుగుణ స్థానిక ప్రెస్ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. 2007 ఆగస్టు 20న ఉమ్మడి రాష్ట్రంలోని విశాఖ జిల్లా జీమాడుగుల మండలం నుర్మతి గ్రామంలో 11 మంది గిరిజన మహిళలపై పాశవికంగా అత్యాచారం చేసిన పోలీసులను నేటికి శిక్షించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు అప్పటి హోం మంత్రి జానారెడ్డి న్యాయం చేయలేదని ఆమె విమర్శించారు. వైద్య పరీక్షలు నేపంతో జాప్యం చేసి సాక్షాలను లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితులైన పోలీసులు సుప్రీం కోర్టు నుంచి స్టే పొందినా బాధితలకు ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో జరిగే అత్యాచారాలను పట్టించుకోని ప్రభుత్వాలు దేశ రాజధానిలో జరిగితే భూతద్దంలో చూస్తున్నారని మండిపడ్డారు. మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో ఓ పాఠశాలలో బాలికలపై అత్యాచారం చేసిన పోలీసులను కూడా శిక్షించలేదని విమర్శించారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా ఆదివాసీలకు న్యాయం జరగడంలేదన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్రం బాగుబాయి, పెందూర్ జైవంతబాయి, రాజవ్వ, లలిత, కన్నవ్వ, ఎల్లవ్వ, ఎలమల రాజవ్వ, లక్ష్మీ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

1న పెన్షన్ విద్రోహ దినం: ఉపాధ్యాయ సంఘాలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

ఉట్నూర్: సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రకటించింది. కమిటీ రాష్ట్ర ప్రతినిధి ముడుగు శామ్యూల్ మంగళవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం ఏక పక్ష విధానాలతో లక్ష 20 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాల భద్రత అగమ్య గోచరంగా మారిందని అన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ ఉద్యోగులు కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇటీవల కాలంలో చనిపోయిన, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబాలకు గ్రాట్యూటి, పీఎఫ్‌లు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయ వాపోయారు. సీపీఎస్ విధానమే ఉద్యోగులకు మేలు చేస్తుందంటూ ఆర్థిక మంత్రి అసెంబ్లీలో ప్రకటించి చేతులు దులుపుకున్నారని ఆయన మండిపడ్డారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని అది ఎవరి దయపై ఆదారపడి లేదని ప్రభుత్వం పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాడుతామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులందరు నల్లబాడ్జీలు ధరించి ర్యాలీల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట సామూహికంగా ధర్నాలో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెందూర్ జైవంతబాయి, పట్టెం సత్యం, వీరయ్య, గోకుల్, ఆత్రం జంగు, నాతరి రమేష్, ఎం. లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

రుణాల కోసం ‘అంబేద్కర్’కు వినతి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

నార్నూర్: గాదిగూడ, నార్నూర్, మండల్లాలోని గిరిజనేతర రైతులకు రుణాలివ్వడంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిర్లక్ష్యం చూపుతోందని వహిస్తున్నారని రైతు సంఘం విమర్శించింది. సంఘం నాయకులు జాదవ్ రాందాస్, కేంద్రే మాధవ్, కాంబ్లే దత్తు తదితరులు మంగళవారం తాడిహత్నూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. గిరిజనేతర రైతులకు తాత్కాలిక పహనీ పత్రాల ఆధారంగా రుణాలు ఇవ్వాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు ఇతర బ్యాంకులు రుణాలు ఇస్తున్నారన్నారు. అయితే టీజీబీ మేనేజర్లు తమకు ఆదేశాలు రాలేదని కాలయాపన చేస్తున్నారని వారు వాపోయారు. దీనిపై కలెక్టర్, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

లంబాడీల ఊసులేని ‘గిరి ఉత్సవ్’



మాట్లాడుతున్న బంజార నాయకులు

నార్నూర్: ఐటీడీఏ నిర్వహిస్తున్న ‘గిరి ఉత్సవ్’లో లంబాడీలకు గుర్తింపు లభించ లేదని బంజార సేవా సంఘం విమర్శించింది. మంగళవారం సంఘం నాయకులు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గిరి ఉత్సవ్‌లో లంబాడీ తెగను విడిచిపెట్టి మిగతా తెగలకు ప్రాధాన్యం ఇచ్చారని, దీంతో గిరి ఉత్సవ్ బహిష్కరిస్తామని సంఘం నాయకులు గంగారాం నాయక్, జాలంసింగ్, రాథోడ్ ఉత్తం, సురేష్ అడెలు హెచ్చరించారు. తాము గిరిజనులం కాదా అని వారు ప్రశ్నించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీసోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

‘డిగ్రీ కాలేజీలను కేయూలోనే కొనసాగించాలి’



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విద్యార్థి జేఏసీ నాయకులు

మంచిర్యాల రూరల్: మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలలోని డిగ్రీ కళాశాలలను కాకతీయ విశ్వవిద్యాలయంలోనే కొనసాగించాలని తెలంగాణ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడారు. దశాబ్ద కాలంగా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని డిగ్రీ కళాశాలలు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగించారన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీలో కలపాలన్న ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ ప్రతిపాదనతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు కేయూకు వెళ్లడానికి రైలు సౌకర్యం ఉందన్నారు. కానీ శాతవాహన యూనివర్సిటీ వెళ్లడానికి దూర భారం అవుతుందన్నారు. కేయూ యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కేయూ అనుబంధ కాలేజీలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ తోట రాజేష్, కన్వీనర్ చిప్పకుర్తి శ్రీనివాస్, వైస్ చైర్మన్ చంద్రగిరి నరేష్, కో కన్వీనర్ అనపర్తి యువరాజ్, అధికార ప్రతినిధి మెట్‌పల్లి రంజిత్‌రావు, జేఏసీ సభ్యులు నల్ల నాగేంద్రప్రసాద్, ఎస్‌కే సల్మాన్ పాల్గొన్నారు.

‘మంచిర్యాల ఎమ్మెల్యే రాజీనామా చేయాలి’

మంచిర్యాల క్రైం: భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ పదవికి రాజీనామా చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బోడ జనార్దన్ డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 324లో 57 ఎకరాల భూమిని అక్రమంగా తండ్రి పేరిట ఎలా బదలాయించుకున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేతో పాటు అతని అనుచరులు రాంచెరువు, పోశమ్మ చెరువు, రాళ్లవాగు, భూదాన్ భూమి, గర్మిళ్ల చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరుతారని వచ్చిన వార్త అవాస్తవమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి గోపతి మల్లేష్ పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి



మాట్లాడుతున్న శాంతకుమారి

కోటపల్లి: ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి అన్నారు. మంగళవారం కోటపల్లి ఆదర్శ పాఠశాలలో అవర్లీబేస్డ్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షాన టీఎస్‌యూటీఎఫ్ ముందుండి పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీవో నెంబర్ 14 సూచిస్తున్నా ఇంతవరకు అమలు కాకపోవడం దారుణమన్నారు. మోడల్‌స్కూల్‌లలో పని చేసే అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులకు నెలకు వేతనం రూ.22వేలు అందించాలన్నారు. అలాగే కస్తూర్బాగాంధీ పాఠశాలల సీఆర్‌టీలకు పదో పీఆర్సీ ప్రకారం పోస్టుకు తగిన వేతనం చెల్లించాలని మహిళా ఉపాధ్యాయులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్‌ల సాధనకు ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్‌ల ముందు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఉపాధ్యాయులతో కలిసి ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా కార్యదర్శి శంకరయ్య, కోశాధికారి రాజవేణు, అవర్లీబేస్డ్ ఉపాధ్యాయుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, నాయకులు మహేష్, వీరస్వామి, భారతి, చంద్ర లేఖ, సరిత, ఆమని, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మేళా రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

శ్రీరాంపూర్: జిల్లాలో ఇప్పటివరకు ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఆన్‌లైన్‌లో ఆయా పాఠశాలలు తమ విద్యార్థుల ప్రదర్శనలను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 15వరకు గడువు పెంచిందని జిల్లా సైన్స్ అధికారి(డీఎస్ఓ)మధుబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో వన్‌టైం రిజిస్ట్రేషన్, విద్యార్థుల నామినేషన్ పూర్తి చేయని వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మొదట స్కూల్ రిజిస్ట్రేషన్ చేసుకుని గడువు లోపు విద్యార్థుల ప్రాజెక్టు వివరాలను నమోదు చేయాలన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఇన్‌స్పైర్‌వాక్స్‌డీఎస్‌టీ.జీఓవీ.ఇన్ అడ్రస్ ద్వారా వెబ్ పేజీ ఓపెన్ చేసినప్పుడు దానిలో స్కూల్ అథార్టిని క్లిక్ చేసినప్పుడు వన్‌టైం రిజిస్ట్రేషన్ వస్తుందని పేర్కొన్నారు. దాన్ని పూర్తి చేసిన తర్వాత ఆన్‌లైన్ మోడ్ వస్తుందన్నారు. దాన్ని క్లిక్ చేస్తే న్యూ స్కూల్ రిజిస్ట్రేషన్ ఫామ్ వస్తుందన్నారు. దానిలో స్కూల్ మెయిల్, డైస్ నెంబర్, కొత్త జిల్లా పేరును నమోదు చేయాలన్నారు. తర్వాత ఫార్వర్డ్ ఫర్ అప్రూవల్ అని డిస్ట్రిక్ట్ అథారిటీకి ఫార్వర్డ్ చేస్తే స్కూల్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ సక్సెస్ అంటూ అప్లికేషన్ వస్తుందన్నారు. ఆతర్వాత జనరేట్ నాలెడ్జ్‌మెంట్ క్రియేట్ చేస్తే సరిపోతుందన్నారు. అప్ నాలెడ్జ్‌మెంట్ సేవ్ చేసి ప్రింట్ తీసుకుని స్కూల్ రికార్డులో భద్రపర్చుకోవాలని కోరారు. జిల్లా అథారిటి ఆమోదం అయ్యాక వన్‌టైం రిజిస్ట్రేషన్‌లో పాఠశాల ఇచ్చిన మెయిల్ ఐడికి మెయిల్ వస్తుందన్నారు. ఆ మెయిల్‌లో పాఠశాల యూజర్ ఐడీ ఉంటుందని పేర్కొన్నారు. గత సంవత్సరం ఓటీఆర్ పూర్తి చేసుకుని యూజర్ ఐడీ పాస్‌వర్డ్ గుర్తు ఉన్నవారు నేరుగా నామినేషన్ చేయవచ్చని తెలిపారు. విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలపై విద్యార్థులకు మక్కువ పెంచే విధంగా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కోరారు.

ముగిసిన ఈ -లెర్నింగ్ శిక్షణ

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామంలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని అధికారులకు ఈ నెల 17వ తేది ప్రారంభం అయిన ఈ-లెర్నింగ్ శిక్షణ మంగళవారం ముగిసింది. 17వ తేది ఈ-లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రారంభించి అధికారులకు శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణలో 12 అంశాలకు సంబంధించి సాఫ్ట్ స్కిల్స్, ఆర్‌టీఏ, ఆఫీస్ ప్రొసీజర్స్, ఫైనాన్స్ ఎకౌంటింగ్‌పై శిక్షణ అందించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రేనింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

● మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం: మట్టి విగ్రహాలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద విగ్రహాల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు హరితహార గణపతులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రసాయనాలతో చేసిన వినాయకులతో పర్యావరణానికి హాని కలుగుతుందని, పరిరక్షణకు అందరూ మట్టి విగ్రహాలను వాడాలని జిల్లా



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాలలో 600 మట్టి విగ్రహాలతో పాటు ఒక మొక్కను జతచేసి హరిత గణపతులను ఈ నెల 24వ తేదీన ఉచితంగా పంపిణీచేయనున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోగలరన్నారు.

ఈ కార్యక్రమంలో క్రీడా యువజన సంక్షేమ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్, కుమార్, పర్యనాలిటి డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ కవిత హజం, సేవా సంఘం అధ్యక్షులు ప్రవీణ్, చరణ్, రాజ్యలక్ష్మి, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

అక్షరాలకు దూరమవుతున్న అడవి బిడ్డలు!

◆ బోధన సిబ్బంది లేక ముందుకు సాగని చదువులు ◆ రెండేళ్లుగా అందని యూనిఫాం దుస్తులు ◆ అడుగడుగునా ఐటీడీఏ నిర్లక్ష్యం!

తరతరాలుగా వస్తున్న వెనుకబాటు తనాన్ని పోగొట్టే అక్షర ఆయుధానికి అడవి బిడ్డలు దూరమవుతూనే ఉన్నారు. ప్రభుత్వం యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న గిరిజనులకు మెరుగైన విద్య అందని ద్రాక్షగానే మారుతోంది. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ఏర్పాటు చేసిన ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాస్తా నాలుగు జిల్లాలుగా విడిపోయినా ఐటీడీఏ పాలన మాత్రం యథావిధిగానే కొనసాగుతోంది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరంభీం జిల్లాలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలలు 134, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు 906 ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 55వేల 234 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. చదువుకోవాలన్న ఆసక్తి ఉన్న పేదరికం వెంటాడుతునే ఉంది. దీనికి తోడు అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోంది. అంతేకాకుండా ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన తమ తలరాతలు మారడం లేదని గిరిజనులు వాపోతున్నారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ గిరిజనుల అభివృద్ధిపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా విభజన తర్వాత ఐటీడీఏ పాలన మరి అస్థవ్యస్థంగా మారింది. పది నెలలు గడిచి పోతున్న ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ పీవోతోనే ఐటీడీఏను ప్రభుత్వం నెట్టుకొస్తోంది. దీంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కొరవడి గిరిజన బడులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

● సరిపడా బోధన సిబ్బందేరి?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో పని చేస్తున్న పాఠశాలల్లో 2650 మంది ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు 1930 పోస్టులను భర్తీ చేయగా మిగితా 720 పోస్టులు ఖాళీగానే ఉంటున్నాయి. అయితే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి మరిన్ని పోస్టులను మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వెయ్యి మందికి పైగా సీఆర్టీ పోస్టులను మంజూరు చేసి ఉపాధ్యాయుల కొరతను తీరుస్తున్న యేటా సీఆర్టీల నియమాకాల్లో కోత విధిస్తున్నారు. దీంతో గిరిజన విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుంది. సీఆర్టీల పని తీరు విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా వారిని రెన్యూవల్ చేస్తూ వస్తున్నారు. కానీ ఈ యేడు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే వచ్చిన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 200 మంది సీఆర్టీలను ప్రభుత్వం పక్కన పెట్టింది. అయిన వారి స్థానంలో కొత్త వారిని నియమించక పోవడంతో సరిపడ బోధన సిబ్బంది లేక చదువులు ముందుకు సాగడం లేదు.

● రెండేళ్లుగా యూనిఫాం దుస్తులే దిక్కులేదు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రెండేళ్లుగా యూనిఫాం దుస్తులకు దిక్కులేకుండా పోయింది. ఇంత కాలం గిరిజన సంక్షేమ పాఠశాలలకు యూనిఫాం దుస్తులను సరఫరా చేసిన విద్యాశాఖ గత రెండేళ్లుగా చేతులెత్తేయడంతో ఆ పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు పాత దుస్తులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అయితే గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్కరికీ రెండు జతల దుస్తులను అందించిన 30 వేలకుపైగా యూనిఫాం దుస్తులు కావాల్సి ఉంది. ఇప్పటికే విద్యాశాఖ అన్ని పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం దుస్తులను అందించింది. గత రెండేళ్లుగా రాష్ట్రస్థాయి అధికారులు యూనిఫాంల అందజేతపై నిర్ణయం తీసుకోక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కానీ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులపై వివక్ష చూపడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు ఏం పాపం చేశారని గిరిజనులు ఆవేదనకు గురవుతున్నారు. పాతబడిన చినిగిన దుస్తులతోనే బడికి వెళ్లాల్సి వస్తుందని గిరిజన విద్యార్థులు పేర్కొంటున్నారు.

● అరకొర వసతులతో అవస్థలే..

గిరిజన బిడ్డల విద్యాభివృద్ధి కోసం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న క్షేత్ర స్థాయిలో మాత్రం భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికి కనీసం మంచి నీరు దొరకని పాఠశాలలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు మరి. కలుషిత నీటినే తాగుతూ విద్యార్థులు భయంకర వ్యాధుల భారీన పడుతున్నారు. శుద్ధజలం పేరిట కోట్లు ఖర్చు చేసి ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసిన అవి పని చేయక మూలనే పడి ఉంటున్నాయి. గత్యంతరం లేక స్థానికంగా అందుబాటులో ఉన్న నీళ్లనే తాగి దాహం తీర్చుకుంటున్నారు. అలాగే, కాలకృత్యాలు కూడా ఆరు బయటనే తీర్చుకోవాల్సిన దుస్థితి కనబడుతుంది. సరిపడా బెంచీలు, కుర్చీలు లేక నేల పైననే కూర్చొని చదువులు కొనసాగిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలల పరిసరాలు అధ్వానంగా మారి చర్మ వ్యాధులు, ఇతరాత్ర వ్యాధుల బారిన పడి ఇబ్బందుల పాలవుతున్నారు. కనీసం పాఠశాల భవనం లేక తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనాల్లోనే చదువులు భయం భయంగా కొనసాగిస్తున్నారు.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

'ఆంధ్రజ్యోతి' ఫోకస్



పై ఫోటోలో కనిపిస్తున్న రేకుల షెడ్డు పాఠశాలను చూశారా? దీన్ని చూస్తేనే ఐటీడీఏ పరిధిలో పని చేస్తున్న పాఠశాలల దుస్థితి ఎలా ఉందో? ఇట్టే అర్థమై పోతుంది. గట్టిగా ఈదురు గాలులు వీస్తే నెలకొరిగే ఈ రేకుల షెడ్డు పాఠశాల ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల న్యానందిగామ గూడెంలోనిది. ఇక్కడ 1 నుంచి 2వ తరగతి వరకు చదువుకోవడానికి అవకాశం ఉంది. మొత్తం 20 మంది విద్యార్థులు ఉండగా ఒకే ఒక ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నాడు. వర్షం వచ్చిందంటే చాలు పలుకా, బలపం పట్టుకొని ఇంటికి పరుగు తీయాల్సి వస్తోంది.

● గిరిజన విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు

- వెడమ బొజ్జు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



గిరిజన విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపుచూస్తోంది. గిరిజనుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా ప్రభుత్వ మాటలకు పొంతన లేకుండా పోతోంది. అరకొరగా దుస్తులను అందిస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. అలాగే సరైన వసతులను కల్పించక పోవడంతో గిరిజన విద్య అధ్వానంగా మారుతోంది. అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థులకు శాపంగా మారింది.

● పాత దుస్తువులతోనే పాఠశాలకు వస్తున్నాం..

- సావిత్రి, 4వ తరగతి విద్యార్థిని



గతేడాది నుంచి ప్రభుత్వం యూనిఫాం దుస్తువులను అందించక పోవడంతో పాత దుస్తువులతోనే బడికి రావాల్సి వస్తుంది. ఇతర పాఠశాలల పిల్లలు ప్రభుత్వం అందించిన దుస్తువులను వేసుకొని వస్తుంటే తాము మాత్రం అందుబాటులో ఉన్న దుస్తువులనే వేసుకుంటున్నాం. సరిపడ దుస్తువులు లేక నిత్యం బడి నుంచి వెళ్లిన తర్వాత పిండేసుకుంటూ మళ్లీ వేసుకుంటున్నాం. ప్రభుత్వం దుస్తువులను అందించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాం.

ఆసరాకు సమ్మె సెగ!

● తపాల ఉద్యోగుల సమ్మెతో నిలిచిన పింఛన్లు

● ఇబ్బందుల్లో పింఛన్‌దారులు

సారంగాపూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆసరా పథకం కింద నిరుపేద వృద్ధులు, వితంతులు, వికలాంగులు, బీడీ కార్మికులకు ప్రతీనెల పింఛన్‌ను పంపిణీ చేస్తోంది. ఈ పథకం కింద వృద్ధులకు, వితంతులకు రూ.వెయ్యి, వికలాంగులకు రూ.1500 ప్రతీనెల చెల్లిస్తున్నారు. నెలలో రెండో వారం లబ్ధిదారులకు డబ్బులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెలకు సంబంధించిన ఫింఛన్ డబ్బులు మంజూరైనప్పటికీ తపాల(పోస్టు) ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న తపాల ఉద్యోగులకు సమాన వేతనం, సమయ పాలనతో పాటు సవరణ చేసిన 7వ ఆర్థిక సంఘం సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. మండలంలోని తపాల ఉద్యోగులు సమ్మె చేయడంతో ఉత్తరాలతో పాటు పింఛన్‌ల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. ఆసరా పథకం కింద పింఛన్లు మంజూరైనప్పటికి పంపిణీ చేసే పరిస్థితి లేదు. దీంతో ఆసరా పింఛన్ దారులకు తిప్పలు తప్పడం లేదు. సమ్మె విరమిస్తే తప్ప ప్రత్యామ్నాయ మార్గం కనిపించడం లేదు. మరోవైపు ఆసరా పథకం కింద లబ్ధిదారులు పింఛన్ ఎప్పుడొస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. బయోమెట్రిక్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్ పోస్టాఫీస్‌లో పంపిణీ చేయడంతో ఉద్యోగులు సమ్మెబాటలో ఉండడం వల్ల పింఛన్ డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమ్మె ప్రభావంతో లబ్ధిదారులకు పింఛన్‌లు ఎలా పంపిణీ చేయాలన్న దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. తమ డిమాండ్‌లను పరిష్కరించే వరకు విధుల్లో చేరేది లేదని తపాల ఉద్యోగుల సంఘం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించినట్లయితే లబ్ధిదారులకు డబ్బులు పంపిణీ చకచకా సాగిపోతుంది. లేనిపక్షంలో పింఛన్ పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు అధికారులను వేడుకుంటున్నారు. ప్రతీనెల తపాల అధికారులు సంబంధిత అధికారుల పింఛన్‌లకు సంబంధించిన ఆక్విటెన్స్‌లను అందిస్తేనే యథావిధిగా పింఛన్ డబ్బులు మంజూరవుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. తపాల అధికారులు సమ్మె బాటలో ఉండడంతో పూర్తిస్థాయిలో పింఛన్లు ఆక్విటెన్స్‌ల డాటా ఇవ్వకపోవడంతో వచ్చేనెల పింఛన్ల మంజూరుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందంటున్నారు. సమ్మె ఎన్నాళ్లు చేస్తారో? ఎప్పుడు విరమిస్తారో? అని పింఛన్ లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.

కాంగ్రెస్‌లో మారనున్న సమీకరణలు

❖ ఉమ్మడి జిల్లా బాధ్యతలు మహేశ్వర్‌రెడ్డికి

❖ మొదట నిర్మల్ జిల్లాలో ఫార్ములా అమలుకు యాక్షన్ ప్లాన్

పొలిటికల్ రిపోర్ట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జీగా బాధ్యతలు చేపట్టిన కుంతియా తన పొలిటికల్ ఫార్ములాను జిల్లా నేతలకు బోధించినట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం కాంగ్రెస్ శ్రేణులు 2019 ఎన్నికల వరకు తమ కార్యకలాపాలను కొనసాగించనున్నారు. అధికార టీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలను లక్ష్యంగా చేసుకుంటూ పూర్వ వైభవం దిశగా కాంగ్రెస్ ఎదురుదాడికి సిద్ధ కానుంది. దీని కోసం ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ సెగ్మెంట్‌లలో కుంతియా ఫార్ములా అమలు బాధ్యతను డీసీసీ అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డికి అప్పగించినట్లు తెలిసింది. ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నేతలతో కూడా అవసరమైతే కుంతియా సమావేశం కానున్నట్లు పేర్కొంటున్నారు.

● నియోజకవర్గాల వారీగా..

మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ తరువాత కొత్తగా ఏర్పడ్డ జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. పార్టీ సమీక్ష సమావేశాలకు కుంతియా స్వయంగా హాజరయ్యే అవకాశాలున్నాయంటున్నారు. ఆ తరువాత పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలు, అమలు చేస్తున్న పథకాల్లోని లోపాలను ఎత్తి చూపుతూ దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. దీనికి తోడుగా అధికార పార్టీ నేతలపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులను అస్త్రాలుగా మలుచుకొని ఎదురుదాడి సాగించాలని ఆ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.

ఒకేసారి రెండు రకాల ఆరోపణలు, విమర్శలతో అధికార పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుంటూ నిరంతర ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు కాంగ్రెస్ సమాయత్తం కాబోతోంది. గతానికి భిన్నంగా కుంతియా ప్రతీ వారం రోజులకొసారి అన్ని జిల్లాల నేతలతో సమీక్ష నిర్వహించి లోటుపాట్లపై చర్చించడమే కాకుండా పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం.. అలాగే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలుస్తుంది.

● నిర్మల్ తరహా ఆందోళనలపై..

గత రెండేళ్ల నుంచి నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీని లక్ష్యంగా చేసుకొని సాగిస్తున్న ఎదురుదాడి వ్యవహారంపై కుంతియా ఆసక్తి కనబర్చినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్‌లో స్థానిక మంత్రిని లక్ష్యంగా చేసుకొని ఆందోళన సాగిస్తున్న అంశాన్ని సమీక్షలో కుంతియా ప్రశంసించినట్లు సమాచారం. మంత్రికి అధికార అండదండలున్నప్పటికీ మిగతా చోట్ల కన్నా నిర్మల్‌లోనే కాంగ్రెస్ మరింద దూకుడుగా దూసుకుపోతుండడాన్ని కుంతియా డిల్లీ హై కమాండ్‌కు తెలిపినట్లు సమాచారం. ఇక ఉమ్మడి జిల్లాలోని అన్ని సెగ్మెంట్‌లలో నిర్మల్‌లో అనుసరించిన ఎదురుదాడి వ్యూహాన్ని కొనసాగించాలంటూ కుంతియా స్థానిక నేతలకు సూచించినట్లు సమాచారం. దీని కోసం మొదట అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవకతవకలు, లోపాలు, అధికార పార్టీ నేతలపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదుల జాబితాను సెగ్మెంట్‌ల వారిగా కాంగ్రెస్ రూపొందించనుంది. దీని కోసం సీనియర్ నేతలతో కలిసి ఓ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని అధిష్టానం ఆదేశించినట్లు తెలిసింది.

● బాధ్యతలు మహేశ్వర్ రెడ్డి చేతికి..

ఉమ్మడి జిల్లాలోని పది సెగ్మెంట్‌లలో కుంతియా ఫార్ములా అమలు బాధ్యతలను మహేశ్వర్ రెడ్డికి అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. నిర్మల్‌లో మాదిరిగానే అన్ని సెగ్మెంట్‌లలో స్థానిక నేతలతో కలిసి ఈ ఫార్ములా అమలుకు పని చేయాలని దీనికి సంబందించిన షెడ్యూల్‌ను రూపొందించాలంటూ కూడా మహేశ్వర్‌రెడ్డికి కుంతియా ఆదేశించినట్లు సమాచారం.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

పత్తి చేనుకు ప్యారాగిల్ట్ తెగులు

• తొలుత నీరందక ఎండదెబ్బ.. ఆ తర్వాత వర్షాలు పడటమే కారణమంటున్న వ్యవసాయ అధికారులు • ఆందోళనలో రైతన్నలు





ఉట్నూర్‌లో ప్యారా గిల్టు తెగులు సోకిన పత్తి చేను.. ఎండిపోయిన మొక్కను చూపుతన్న రైతు

ఉట్నూర్: తెల్లబంగారం పండించి లాభాలు పొందవచ్చని భావించిన అన్నదాతలు వాడిపోతున్న పత్తి పంటను చూసి ఆందోళన చెందుతున్నారు. సరికొత్తగా ఏజెన్సీ ప్రాంతంలో పత్తి పండిస్తున్న రైతుల పత్తికి వడులు (ప్యారాగిల్టు) తెగులు సోకినట్లు వ్యవసాయ శాఖ అధికారులు బావిస్తున్నారు. ఒక్క ఉట్నూర్ మండలంలోనే గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ప్యారాగిల్టు తెగులు సోకడంతో సుమారు 3. 50 కోట్ల మేర రైతులకు నష్టం కల్గుతుందని రైతులు భావిస్తున్నారు. ఎకరా పత్తి పంట పండించడానికి రూ.20 వేలు ఖర్చు చేసిన రైతులకు పత్తి పంట అమ్మడం ద్వారా రూ.70 వేలు రాబడి వచ్చేదని, దీంతో ఐదు వందల ఎకరాలకు రూ.పది లక్షలు ఖర్చు కాగా అమ్మడం ద్వారా రూ.3.50 కోట్లు వచ్చేవని రైతులు పేర్కొంటున్నారు. ఇటీవల కురిసిన గాలితో కూడిన వర్షాలకు కొత్తరకం తెగులు వడులు సోకి ఉంటుందని వ్యవసాయ అధికారులు అంటు న్నారు. ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్, రాంలింగంపేట్, పాత ఉట్నూర్, నాగాపూర్, తాండ్ర, నర్సాపూర్, పులిమడుగు, కుమ్మరి తాండ, శ్యాంపూర్, లక్షటిపేట ప్రాంతాలలో పత్తి పంటకు ప్యారాగిల్టు తెగులు సోకడంతో ఐదు వందల ఎకరాల వరకు పత్తి పంట నష్ట పోయినట్లు రైతులు బావిస్తున్నారు.

ఇంద్రవెల్లి మండలంలో

ఇంద్రవెల్లి: మండలంలోని పత్తి పంటకు ప్యారవిల్ట్ తెగులు సోకాయని మండల వ్యవసాయ అధికారి కైలాస్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మల్లాపూర్, దుర్వగూడ, తదితర గ్రామ శివారులో పత్తిపంటను పరిశీలించారు. అనంతరం విలే కరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వర్షాలు లేక పోవడం, ఇటీవల వర్షాలు కురవడంతో ఈ వ్యాధి పత్తి పంటకు సోకిందని ఈ తెగులు వల్ల పత్తి పంట వడలిపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు పోటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి 30 కిలోల యూరియాతో 75 గ్రాముల కార్బండిజం, వ ం న్కో జా బ్ (ప్రింట్) కలిపి మొక్క మొదళ్ల దగ్గర వేయాలని సూచించారు.



మల్లాపూర్‌లో ప్యారగిల్ట్ సోకిన పత్తి పంట

నివారణ ఇలా..

1. మల్లీకే 13045 రెండు కిలోలు ఒక ఎకరానికి రెండు వందల లీటర్ల నీటీలో కలిపి పిచికారి చేయాలి.

2. స్ప్రే చేసిన రెండవ రోజు యూరియా 30 కిలోలు, స్ప్రింట్ ఫౌడర్ ఐదు వందల గ్రాములు కలుపుకోని చెట్టు మొదల్లో వేయాలి.

3. కాపార్ ఆక్సిక్లోరైడ్ ఐదు వందల గ్రాములు, ప్లాంటో మైసిన్ 20 గ్రాములు, రెండువందల లీటర్ల నీటీలో కలుపుకోని చెట్ల మొదల్లలో ఒక కప్పు చోప్పున పోయాలి

మొక్కలు ఎండి పోతున్నాయి

ఆదే దన్‌లాల్, రైతు, ఉట్నూర్



పది ఎకరాలలో పత్తి పంట వేయగా ఐదు ఎకరాలలో పత్తి పంట వాడి పోతుంది. మూడు రోజులుగా కురిసిన వర్షానికి పత్తి పంట ఎండిపోవడంతో లక్ష రూపాయల నష్టం వస్తుంది. అధికారులు వ్యవసాయ సూచనలు అందిస్తే రైతులు నష్ట పోకుండా ఉంటారు.

వడులు తెగులుకు నివారణ ముఖ్యం

రాథోడ్ గణేష్, వ్యవసాయ అధికారి , ఉట్నూర్



ఉట్నూర్ ప్రాంతంలో ఇటీవల కురిసిన గాలితో కూడిన వర్షాలకు వడులు (ప్యారాగిల్టు) తెగులు సోకినట్లు బావిస్తున్నాం. ఉట్నూర్ మండలంలోని రైతుల కోరిక మేరకు పంటలను పరిశీలిస్తున్నాం. ప్యారాగిల్టు తెగులు నుంచి పత్తి పంటను ఇలా కాపాడుకోవచ్చు.

పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం సబ్సిడీపై పాడిగేదెలు

• రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ లోక భూమారెడ్డి

తలమడుగు: తెలంగాణ రాష్ట్రంలో పాడిపరిశ్రమను మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా సబ్సిడీపై పాడి గేదెలను అందిస్తుందని వాటిని సద్వినియోగ పర్చుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పాడిఎరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ లోక భూమారెడ్డి కోరారు. మంగళ వారం మండలంలోని పల్లి(బి) గ్రామంలో గల డెయిరీని పరిశీలించి అనంతరం స్థానిక శబరీమాతా ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోక భూమారెడ్డి మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ రాష్ట్రంలో రైతలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యంగా పాడి పరిశ్రమపై ఆధార



పల్లి(బి)లో డెయిరీని పరిశీలిస్తున్న లోక భూమారెడ్డి

పడ్డ రైతులకు ప్రభుత్వాలు ఏనాడు పట్టించుకోలేదన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవే శపెట్టిందన్నారు. రైతులకు సహకార సంఘాల ద్వారా సబ్సీడీపై పాడిగేదెలను, ఆవులను అందించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పాటు చేసుకొని పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం పల్లి(బి) గ్రామానికి చెందిన నల్ల రవీందర్ రెడ్డి, డైరీ ఫాంను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల 5న పల్లి(బి)లో రాష్ట్ర మంత్రి జోగురామన్న, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌లు పర్యటించనున్నారని ఈ పర్యటన సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తారన్నారు. గ్రామానికి మంజూరైన స్మశాన వాటిక వైకుంఠ దామ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. కాగా పల్లి(బి)లో వచ్చే సంవత్సరం శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శబరిమాత ఆశ్రమ ఆవరణలో సీసీరోడ్డు, తాగునీటి వసతి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఆశ్రమ సభ్యులు ఆయనను కోరారు. ఈయన వెంట మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఆశమ్మ, నర్సింములు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, మార్కండేయా పాల్గొన్నారు.

మట్టి గణపతులే శ్రేయస్కరం

• డీఈవో లింగయ్య



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న డీఈవో లింగయ్య

దిలాబాద్ టౌన్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినా యక విగ్రహాలే శ్రేయస్క రమని డీఈఓ లింగయ్య అన్నారు. ఈనెల 25 నుంచి వినాయక చవితి నవరాత్రులను పురస్క రించుకొని మంగళవారం గజిటెడ్ నెంబర్ 2 పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయకుల విగ్రహాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన డీఈవో మాట్లాడుతూ దేశంలో అనేక వ్యర్థ పదార్థాల వల్ల పర్యావరణం కాలుష్యమవుతుందని అన్నారు. ఇటు రసా యనిక రంగులతో తయారు చేసిన గణపతి విగ్రహాలను వినియోగించి నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితంగా మారుతుందన్నారు. అంతేకాకుండా ఈ కలుషిత నీటి వల్ల అందులో ఉన్న ఎన్నో జీవులు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఆ కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇటువంటి కాలుష్యం జరుగకుండా ముందుగా అందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంక్షేమ మండలి సభ్యుడు విద్యాసాగర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న డీఈవో

సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికుల రిలే దీక్షలు



రిలే దీక్షలు చేస్తున్న ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు

ఆదిలాబాద్‌టౌన్: ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఎదుర్కొంటున్న డిమాండ్‌లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రిలే దీక్షలు చేపట్టినట్లు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 ఏప్రిల్ 1 నుంచి కార్మికులకు రావాల్సిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని, జాప్యం అయినందుకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అద బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను పెంచాలన్నారు. సకలజనుల సమ్మె కాలాన్ని వెంటనే వేతనంతో కూడిన సెలవుగా పరిగణించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో కార్మికులు సుధాకర్, హిరాజి, శేఖర్, నారాయణ, హారీఫ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

27న మానవ హక్కుల వేదిక మహాసభలు

సిరికొండ: మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా మహాసభ ఈ నెల 27న ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కార్యదర్శి ఆత్రం బుజంగ్‌రావు తెలిపారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు సూరప్ తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థలో పోస్టాఫీస్ కార్యాలయ భవనం



కూలిపోయే స్థితిలో ఉర్దూ మీడియం కస్తూర్బా గాంధీ పాఠశాల



పగుళ్లు తేలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

ఎప్పుడు కూలునో ఎవరికెరుక!

భైంసా: జిల్లాలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో పలు పురాతన భవనాలు, పెంకుటిళ్లు శిథిలావస్థకు చేరాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఏ ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు రంగంలోకి దిగి, శిథిల గృహాలను

- శిథిలావస్థలో భవనాలు
- వర్షాలతో పొంచి ఉన్న ముప్పు
- నిర్మల్ జిల్లాలో 100కు పైగా శిథిల భవనాల గుర్తింపు
- చోద్యం చూస్తున్న అధికారులు



ప్రమాదకరంగా మారిన ఉన్నత పాఠశాల భవనం

కూల్చివేయాల్సిన అవసరముంది. ఈమేరకు ఇప్పటికే మున్సిపల్ శాఖ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ఆదేశాలు జారీ చేసినా, అధికారయంత్రాంగం చోద్యం చూస్తున్న తీరు విమర్శలకు తావిస్తున్నది.

● రెండు పట్టణాల్లో 100కు పైగా భవనాల గుర్తింపు

గతేడాది ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాల్లో దాదాపు 100కు పైగా శిథిలమైన భవనాలు, నివాస గృహాలను గుర్తించారు. ఇందులో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన, ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భవనాలు, పెంకుటిళ్లు ఉన్నాయి. భైంసా పట్టణ పరిధిలో 37 భవనాలు శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా మారినట్లు మున్సిపల్ అధికారులు తేల్చి, యజమానులకు నోటీసులు జారీచేశారు. వారి నుంచి ఎలాంటి స్పందనా లేదు. అధికారులు కూల్చివేయాలంటే, ఆయా భవనాల నాణ్యతను మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి ధ్రువీకరణపత్రం జారీ చేయాలి. కానీ ఈ విషయంలో తాత్సారం చేయడం వల్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

త్వరలోనే చర్యలు

- ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్, భైంసా

భైంసాలో శిథిలావస్థకు చేరిన 37 భవనాలను ఇప్ప టికే గుర్తించాం. ఇంజినీరింగ్ అధికారుల ద్వారా వాటి నాణ్యత నిర్ధారిస్తాం. ఆ తర్వాతే తదుపరి చర్య లు తీసుకుంటాం. ఈలోపు ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా ఆయా యజమానులకు నోటీసులు జారీచేశాం.

రైలు ప్రయాణికుల కోసం
టోల్‌ఫ్రీ నెం 182

రామకృష్ణాపూర్: కొన్నాళ్లుగా రైళ్లలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు దొంగ తనాలు, ఆకతాయిల ఆగడాలు పెరిగిపోవడంతో రైలు ప్రయాణం అంటేనే సామాన్యుల వెన్నులో వణుకుపుడుతున్నది. ఇలాంటి ఫిర్యాదుల నేప థ్యంలో తాజాగా రైల్వేశాఖ రంగంలోకి దిగింది. ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసింది. రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఆగంతుకులు బోగి లోకి చొరబడ్డా, బంగారం, నగదు ఎత్తుకెళ్లినా, తోటి ప్రయాణికులు పేకాడుతూ, మద్యం సేవిస్తూ



మీకు ఇబ్బంది కలిగించినా, రైలు లోంచి ఎవరైనా ప్రమాదవశాత్తూ కింద పడిపోయినా, ఎవరికైనా వైద్యసహాయం అవసరమైనా ఇన్నాళ్లూ ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలిసేది కాదు. తాజాగా ఇలాంటి ఫిర్యాదులు స్వీకరించి, తక్షణం సాయం చేసేందుకు రైల్వే శాఖ 182 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పా టుచేసింది. ఈ ఉచిత కాల్ సదుపాయం ద్వారా మీ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్ల వచ్చు. ఒకవేళ ఫోన్ చేసి మాట్లాడే పరిస్థితి లేకుంటే సమస్య గురించి ఎస్ఎంఎస్ రూపంలో గానీ, వాట్సాప్ ద్వారాగానీ 9701373722 నంబర్‌కు మెస్సేజ్ కూడా పెట్టవచ్చు. ఈ మెస్సేజ్ అందగానే కంట్రోల్ రూంలో ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) సిబ్బంది అప్రమత్తమై, తదుపరి రైలు అగే స్టేషన్‌లోని సిబ్బందినిగానీ, రైలులోనే విధులు నిర్వహిస్తున్న సిబ్బందినిగానీ పంపి, మీకు సాయం అందిసారు.



ఆసుపత్రి పక్కనే మొక్కలు

అదిరిందయ్యా.. 'చంద్రం'...!!

అది కాగజ్‌నగర్ పట్టణంలోనే పేరుగాంచిన ఆసుపత్రి. దాని పక్కన ఖాళీగా ఉన్న ఎకరా స్థలం, సేంద్రియ సేద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎస్పీఎం మిల్లులో పనిచేసి ఖాళీగా ఉంటున్న చంద్రయ్య అనే కార్మికుడు, కర్షకుడి అవతారం ఎత్తి, వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పూలు పండిస్తున్నాడు. పూర్తిగా ప్రకృతి విధానంలో సాగుచేస్తున్న ఆయన, పురుగుల ఏరివేతకు అవలంబిస్తున్న విధానం ఎందరినో ఆలోచింపజేస్తున్నది.

◆ కాగజ్‌నగర్

- కాగజ్‌నగర్ పట్టణం నడిబొడ్డున సేంద్రియ సాగు
- విభిన్న రకాల కూరగాయలు, పండ్ల మొక్కల పెంపకం
- పురుగుల ఏరివేతకు పక్షుల సాయం

కాగజ్‌నగర్ పట్టణంలోని చెక్‌పోస్టు సమీపంలో ఉండే మణికంఠ నర్సింగ్ హోంలో ఎకరా స్థలం ఖాళీగా ఉంది. ఇందులో సేంద్రియ పద్ధతిలో పూలు, కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచితే బాగుంటుందని చంద్రయ్య ఆలోచించాడు. అనుకున్నదే తడువుగా యజమానిని కలిసి మాట్లాడాడు. ఆయన ఒప్పుకోవడంతో మేలు రకం విత్తనాలు, మొక్కలను తెచ్చి నాటాడు. వంకాయ, కాకర, బీరకాయలాంటి కూరగాయాలతో పాటు కరివేప ఇతర ఆకుకూరలు, మామడి, జామలాంటి పండ్ల మొక్కలు, మందారం, రాత్రిరాణి, అర్కిల్, నూరువారాల పూలు లాంటి ఎన్నో మొక్కలను పెంచుతున్నాడు.



చంద్రయ్య

● పురుగుల వేట..

సేంద్రియ వ్యవసాయం చేస్తున్న చంద్రయ్య, పురుగులను చంపేందుకు వినూత్న పద్ధతులు అవలంబిస్తున్నాడు. తోటలోని ఓ ప్రాంతంలో పక్షుల కోసం రోజూ ధాన్యం, ఇతరత్రా దాణావేయసాగాడు. దీంతో వందలాదిగా పక్షులు తరలిరావడం మొదలైంది. అవి కాస్తా మొక్కలు, చెట్ల మీది పురుగులను సైతం ఏరుకుతినడం ప్రారంభించా యి. దీంతో చీడపీడల సమస్య దూరమైంది.

● చాలా సంతోషంగా ఉంది..

- చంద్రయ్య, కాగజ్‌నగర్

నేను గతంలో ఎస్పీఎం మిల్లులో పని చేశాను. మూతపడడంతో ఖాళీగా ఉంటున్నాను. మణికంఠ నర్సింగ్ హోంలో ఎకరా స్థలం ఖాళీగా ఉంది. దీంతో సేంద్రియ పద్ధతిలో వివిధ పంటలు సాగుచేయాలనే ఆలోచన వచ్చింది. వెంటనే యజమానితో మాట్లాడి, వివిధ పంటలు వేశాను. సేంద్రియ ఎరువులు వాడడం వల్ల నాణ్యమైన పండ్లు, కూరగాయలు చేతికి వస్తున్నాయి. వీటిపై పురుగులను తొలిదశలోనే పక్షులు తినేస్తున్నాయి. రెండేళ్ల నుంచి ఇదే విధానాన్ని అవలంబిస్తున్నాను.





వివిధ రకాల పూల మొక్కలు

క్రీడల్లో రవికిరణం



హాకీ ఆడుతున్న రవి కుమార్

ఆయనో సింగరేణి కార్మికుడు. విధి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే వివిధ ఆటల్లోనూ సత్తా చాటుతున్నాడు. పాల్గొన్న ప్రతిపోటీలోనూ పతకం సాధించడం ఆయన స్పెషాలిటీ. ఏరియా స్థాయిలో ఇప్పటికే ఆరుసార్లు చాంపియన్‌షిప్ గెలుచుకున్నాడు. ఈ క్రమంలో పనిచేస్తున్న సంస్థకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నాడు.

◆ మందమర్రి

- సింగరేణి కార్మికుడి సత్తా
- ఏరియా స్థాయిలో ఆరుసార్లు చాంపియన్‌షిప్
- అన్ని ఆటల్లోనూ ప్రతిభ

మందమర్రి ఏరియాలో కోల్ శాంప్లింగ్ మజ్దూర్‌గా పని చేస్తున్న అంగోతి రవికుమార్ అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలింగ్ త్రో తదితర క్రీడల్లో సత్తాచాటుతూ సింగరేణికి వన్నెతెస్తున్నాడు. 2007లో ఉద్యోగంలో చేరిన ఈ యువ క్రీడాకారుడు ఇప్పటి వరకు ఆరుసార్లు ఏరియా చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు. 2009 నుంచి వరుసగా రవికుమార్ ఈ ఘనత సాధిస్తున్నాడు. పలుమార్లు



కోల్ ఇండియా పోటీల్లో కాంస్య పతకం అందుకుంటున్న రవికుమార్

కోల్‌ఇండియా పోటీల్లో పాల్గొని, సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగరేశాడు. భూపాలపల్లి ఏరియాలో జరిగిన కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్‌లో ట్రిపుల్ జంప్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఏ ఆట ఆడినా తన జట్టును గెలిపించడమే ధ్యేయంగా రవికుమార్ పట్టుదలతో కృషిచేస్తాడు.

● మిగతా కార్మికులకు భిన్నంగా..

మిగతా కార్మికులకు భిన్నంగా రవికుమార్ క్రీడలపై శ్రద్ధాసక్తులు కనబరుస్తున్నాడు. చాలామంది క్రీడల్లో రాణించినా, కొలువులో చేరాక వాటి ఊసే మరచిపోతుంటారు. కానీ రవికుమార్, ఓవైపు వృత్తిధర్మాన్ని నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల్లో సత్తా చాటుతుండడం విశేషం. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్రీడలు సాధన చేస్తుంటాడు. ఎప్పుడూ ఫిట్‌నెస్‌తో ఉండడం రవికుమార్ ప్రత్యేకత. చాలా మంది క్రీడాకారులు ఒకటి, రెండు ఆటలకే పరిమితమవుతుంటారు. కానీ రవికుమార్ లెక్కలేనన్ని క్రీడల్లో రాణిస్తూ సింగరేణికీ, జిల్లాకు పేరుతెస్తున్నాడు. ఈక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాల్లోనూ అనేక బహుమతులు సాధించాడు. జాతీయ స్థాయి పోటీల్లో



ప్రభుత్వ విప్‌తో రవికుమార్

రాణించడమే తన లక్ష్యమని చెబుతున్న రవికుమార్, ఆ దిశగా విజయవంతమవ్వాలని ఆశిద్దాం.

● సింగరేణి అధికారుల ప్రోత్సాహం వల్లే..

సింగరేణి అధికారులు, తోటి కార్మికులు అందిస్తున్న ప్రోత్సాహం వల్లే క్రీడల్లో రాణించగలుగుతున్నాను. విద్యార్థి దశ నుంచే నాకు ఆటలంటే ఇష్టం. అన్ని క్రీడల్లోనూ ప్రావీణ్యం ఉంది. అందువల్ల ప్రతిరోజూ వివిధ అంశాల్లో సాధన చేస్తుంటాను. అథ్లెటిక్స్‌కు సంబంధించి 800, 200,1500 400, ట్రిపుల్ జంప్ అంశాల్లో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలవాలనేది నా ఆకాంక్ష. మరో పదేళ్ల వరకు ఆటలు ఆడుతాను. క్రీడలతో శారీరక దారుఢ్యం, ఆరోగ్యం పెంపొందుతాయి.



రవికుమార్‌ను సన్మానిస్తున్న మందమర్రి ఏరియా జీఎం

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

జంతర్‌మంతర్

1. ష్వభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహరా? శాకాహరా?

బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !

టీచర్ : !!!!!!!!


జవాబులు

చెప్పగలరా? : మందారం

జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం

జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు					
1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వెస్ట్‌మెంట్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- Asian Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- Asian Cinemas అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- Asian Radhika కాప్రా 10.30,1.25,7.25,10.30
- Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- Asian - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- Asian Shah Shahenshah ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR 10.20,1.30,4.40,7.50,11.00
- PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR Central Mall ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR Forum Mall 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- Cinemax Ameerpet 10.10,4.00,7.10,10.20
- Cinemax Shameerpet ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis Kukatpally 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis CCPL - Malkajgiri 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis Attapur 10.40,1.40,4.20,7.40,10.30
- Tivoli Secunderabad ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK Multiplex L.B.Nagar 11.00,4.30,7.30,10.00
- Asian - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- Geetha Asian - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00


విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
- PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
- PVR బంజారాహిల్స్ - 10.25,4.25
- PVR Central Mall పంజాగుట్ట - 12.00,4.10
- PVR Forum Mall 10.35,1.15,7.25,10.15
- INOX బంజారాహిల్స్ - 4.25,10.25
- INOX కాచిగూడ - 4.30,10.30
- Cinemax అమీర్‌పేట్ - 10.20,5.00
- Cinemax శామీర్‌పేట్ - 2.20,7.50
- Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
- Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
- Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
- Asian కూకట్‌పల్లి - 1.40,7.40
- Asian అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
- Asian Radhika కాప్రా ఎ/సి - 4.40,10.40
- Asian ఉప్పల్ - 10.50,4.30,10.30
- Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
- BVK Multiplex ఎ/సి - 2.00,4.40,7.30
- Asian హన్మకొండ - 1.40,7.40
- Geetha Asian నిజామాబాద్ - 1.30,10.20
- SVC కరీంనగర్ - 6.15,9.15
- వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45

గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM

షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 1.00,3.30,8.15,10.45	BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40	ASIAN Multiplex - కూకట్‌పల్లి 10.50,4.50
PVR 11.35,2.20,7.35,10.20	Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.40,2.15,7.50	ASIAN - అత్తాపూర్ 4.40,10.40
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	Cinépolis - 11.00,2.20,7.55,10.45	ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20	Cinépolis ATTAPUR ఎ/సి - 11.10,2.00,7.35	MULTIPLEX BVK ఎ/సి - 11.15,4.45,10.15
PVR 11.10,1.50,5.00,7.35,10.50	Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40	ASIAN శ్రీదేవి - హన్మకొండ
INOX 11.00,4.40,7.20,10.00	ఎ/సి - 11.40,2.20,7.40	GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
INOX - కాచిగూడ 10.20,5.25,9.50	ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
BIG Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40	ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10

సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30

గంగ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15

షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 11.30AM

స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

SVR శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	సాయికృష్ణ - కరీంనగర్	శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	దుర్గా కళామందిర్ - జగిత్యాల
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	శ్రీనివాస - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
రేపటి నుండి:	శుక్రవారం నుండి:	రంగా 70 ఎ/సి - వనపర్తి	కేజేఆర్ - భువనగిరి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - నల్గొండ	భవాని ఎ/సి - పరిగి	బాలాజీ - సిద్దిపేట

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	ఇసిఐఎల్ - 2.15,9.15
PVR - మాదాపూర్ 1.00,7.25	INOX - బంజారాహిల్స్ 2.25,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN Multiplex - కూకట్‌పల్లి 7.30PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ASIAN - అత్తాపూర్ 1.30PM
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	MULTIPLEX BVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM	Cinetown - మియాపూర్ 2.30PM
TIVOLI 11.00,10.00PM	ASIAN - హన్మకొండ - 4.50PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
ASIAN - ఉప్పల్ 1.45,7.45	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	ఆదిలాబాద్
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	మహేశ్వరి - ఆదిలాబాద్
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	నారాయణ ఎ/సి - నిర్మల్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	**మెదక్**
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	సీతారామ ఎ/సి- సిద్దిపేట
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	మోహన్ -జహీరాబాద్
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	**రంగారెడ్డి**
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	లక్ష్మి ఎ/సి - తాండూర్
		తిరుమల - సూర్యాపేట్	భవాని ఎ/సి - పరిగి
		వసుంధర - భువనగిరి	
		రంగ ఎ/సి - కోదాడ	

ముగిసిన అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు

● అట్టహాసంగా రెండో రోజు ముగిసిన వేడుకలు ● క్రీడాకారులను అన్ని రకాల ఆదుకుంటాం : కుమరం భీం ట్రాన్స్‌పోర్టు అధికారి శ్యాం నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న డీటీవో శ్యాంనాయక్



5 కె రన్‌లో పాల్గొన్న క్రీడాకారులు



ట్రిపుల్ జంప్ చేస్తున్న క్రీడాకారుడు

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని అంతర్ జిల్లాల నవోదయ అథ్లెటిక్స్, సైన్స్ ఫెయిర్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఉదయం జావెలింగ్ త్రో, లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెం, 800 ట్రాక్ మీటర్లు, 5 కిలోమీటర్ల పరుగు పందెం, హార్డిల్స్, ట్రిపుల్ జంప్, షాట్‌ఫుట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు సాయంత్రం వరకు సాగాయి.

అనంతరం ముగింపు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కుమరం భీం జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శ్యాం నాయక్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ లక్ష్యాలను అధిగమించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. దీంతో రాష్ట్ర స్థాయికి గుర్తింపు వస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల వల్ల శరీర దృఢత్వం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా చక్కటి ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. దీంతో చదువులపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశాలుంటాయన్నారు. లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి చక్కటి లక్ష్యాలతో చదువులు కొనసాగించాలన్నారు. వీటితో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. దీంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో వారికి మంచి గుర్తింపు వస్తోందన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పద్మ సత్యనారాయణ మాట్లాడుతూ యువత చేతిలోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచి అత్యున్నత లక్ష్యాలతో చదువాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా చక్కటి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ చక్రపాణి మాట్లాడుతూ కుమరం భీం జిల్లాలో తొలిసారిగా అంతర్ జిల్లా నవోదయ విద్యాలయాల అథ్లెటిక్స్ మీట్, సైన్స్ ఫెయిర్ నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు, నవోదయా విద్యాలయం సిబ్బంది, 9 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

అథ్లెటిక్స్ విభాగంలో అంతర్ జిల్లా నవోదయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారుల వివరాలను నిర్వాహకులు, ప్రిన్సిపాల్ మంగళవారం సాయంత్రం

అండర్-19 విభాగంలో డిస్క్ త్రో ఎల్.వెంకట్(వరంగల్) ప్రథమ, కె.పరుశురాం(మహబూబ్‌నగర్) ద్వితీయ, బి.నిశిత్(మెదక్) తృతీయ, హైజంప్ విభాగంలో పి.సాయికుమార్(ఆదిలాబాద్) ప్రథమ, ఎం.సాయిప్రదీప్(రంగారెడ్డి) ద్వితీయ, 5 కిలోమీటర్ల పరుగు పందెంలో ఎ.కార్తిక్(ఆదిలాబాద్) ప్రథమ, వి.చంద్రశేఖర్(రంగారెడ్డి) ద్వితీయ, ఏ.పృధ్వీరాజ్(మెదక్) తృతీయ, 5 కిలోమీటర్ల నడకలో జె.ఉదయ్(వరంగల్) ప్రథమ, ఎన్.సాయి కార్తీక్(ఆదిలాబాద్) ద్వితీయ, 800 మీటర్ల విభాగంలో వై.బార్గవ్(నల్గొండ) ప్రథమ, ఎం.అకాష్(మెదక్) ద్వితీయ స్థానంలో నిలిచారు.

అండర్-19 బాలికల విభాగంలో లాంగ్ జంప్ యు.స్వర్ణలత(మెదక్) ప్రథమ, బీసీ మహేశ్వరీ(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఆర్.సాయి ప్రసన్న(ఆదిలాబాద్) తృతీయలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డిస్క్ త్రోలో డి.లిఖిత(కరీంనగర్) ప్రథమ, డి.అఖిల(మహబూబ్‌నగర్) ద్వితీయ, 800 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో టీ.గౌతమి(మహబూబ్‌నగర్) ప్రథమ, ఎం.విజయలక్ష్మి(ఆదిలాబాద్) ద్వితీయ, 200 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో బి.నిహారిక(మహబూబ్‌నగర్) ప్రథమ, వి.మనుష(ఆదిలాబాద్) ద్వితీయ, షాట్‌పుట్‌లో కె.పవిత్ర(మెదక్) ప్రథమ, బీసీ మహేశ్వరీ(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఏ.శిరిష(ఆదిలాబాద్) తృతీయ, ట్రిపుల్ జంప్ విభాగంలో కె.రవలి(మెదక్) ప్రథమ, బీసీ మహేశ్వరీ(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఆర్.రాజేశ్వరీ(ఆదిలాబాద్) తృతీయ, హైజంప్‌లో లక్ష్మి బార్గవి(నల్గొండ) ప్రథమ, 100 మీటర్ల హార్డిల్స్ యు.స్వర్ణలత(మెదక్) ప్రథమ, 5 కిలో మీటర్ల పరుగు పందెంలో డి.అఖిల(మహబూబ్‌నగర్) ప్రథమ, స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.

అండర్-17 బాలుర విభాగంలో హై జంప్‌లో పి.అనీల్‌కుమార్(ఆదిలాబాద్) ప్రథమ, ఎం.జగపత్ నాయక్(మహబూబ్‌నగర్) ద్వితీయ, 100 మీటర్ల విభాగంలో కె.దినేష్(మహబూబ్‌నగర్) ప్రథమ, ఎల్.ఈశ్వర్(వరంగల్) ద్వితీయ, ఎస్.దత్తు(నిజామాబాద్) తృతీయ, 3 కిలోమీటర్ల రన్నింగ్ విభాగంలో కుమార్ శంకర్(రంగారెడ్డి) ప్రథమ, జి.అఖిల్(వరంగల్) ద్వితీయ, ఎం.జగపతినాయక్(మహబూబ్‌నగర్) తృతీయ, లాంగ్ జంప్ విభాగంలో ఎం.కృష్ణ(నల్గొండ) ద్వితీయ, బయాఖాన్(రంగారెడ్డి) తృతీయ స్థానాల్లో చోటు దక్కించుకున్నట్లు పేర్కొన్నారు.

మిగితా గెలుపొందిన వారి జాబితా వివరాలు సంబంధిత అధికారులకు అందజేస్తున్నట్టు ప్రకటించారు.

విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగ..



కాగజ్‌నగర్ నవోదయలోని విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగ

కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయంలో పలు విద్యుత్ స్తంభాలకు తీగ మొక్కలు అల్లుకున్నాయి. దీంతో ఎప్పుడు ఎం జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించి వీటిని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - కాగజ్‌నగర్

ఘనంగా చిన్న పొలాల పండగ



కలపతో తయారు చేసిన ఎడ్లబండ్లతో ప్రదర్శనగా వెళ్తున్న చిన్నారులు

ఆసిఫాబాద్ : పొలాల అమావాస్యను పురస్కరించుకుని మంగళవారం చిన్నపొలాల పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి కలపతో తయారు చేసిన ఎడ్లబండ్లతో పట్టణంలోని పలు వీధుల గుం డా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్‌లోని అంకమరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏటేటా తగ్గుతున్న కార్మికులు

● 2012లో 63,429 మంది ఓటర్లు ● 2017 జూలై నాటికి 55,376

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

సింగరేణి కాలరీస్‌లో ఐదేళ్లలో ఓటర్ల సంఖ్య (కార్మికుల సంఖ్య) భారీగా తగ్గింది. 2012 జూన్ 28న జరిగిన గుర్తింపు ఎన్నికల్లో 63,429 మంది ఓటర్లు ఉండగా 2017, జూలై నాటికి 55,376కు పడిపోయింది. 2016-17 సంవత్సరాలలో 5,500 మంది కొత్తగా రిక్రూట్ కావడం వల్ల ఈ సంఖ్య అక్కడ ఉంది. మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం జిల్లాలలో మొత్తం 55,376 మంది కార్మికులు 11 ఏరియాల్లో పని చేస్తున్నారు.

ఓటర్ల జాబితాను మరోసారి సరిచేసి ఈ నెల 30న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంసుందర్ ప్రకటించనున్నారు.

ప్రతిసారి ఎన్నికలు ఆలస్యం

సింగరేణిలో ఇప్పటి వరకు ఐదుసార్లు ఎన్నికలు జరగగా మూడుసార్లు ఏఐటీయూసీ, ఒకసారి ఐఎన్‌టీయూసీ, మరోసారి టీబీజీకేఎస్‌లు విజయం సాధించాయి. 1998 సెప్టెంబర్ 14న జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించి రెండేళ్ల పాటు గుర్తింపు సంఘంగా ఉంది. తిరిగి 2000ల సంవత్సరం ఫిబ్రవరి 11న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. అప్పుడు యూనియన్ గుర్తింపు కాల పరిమితి రెండు సంవత్సరాలే ఉంది. కాగా 2003 మే 9న జరిగిన గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది. అప్పటికి గుర్తింపుసంఘం కాల పరిమితిని నాలుగు సంవత్సరాలకు పెంచారు. తిరిగి 2007 ఆగస్టు 10న జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించి నాలుగు సంవత్సరాలు అధికార సంఘంగా కొనసాగింది. 2012 జూన్ 28న జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం సాధించింది.

సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు ప్రతిసారి అనుకున్న సమయానికి జరగడం లేదు. ప్రస్తుతం టీబీజీకేఎస్ జూన్ 2012 నుంచి అధికార సంఘంగా కొనసాగుతుండగా ఎన్నికలు 14 నెలలు ఆలస్యంగా జరుగుతున్నాయి. మరో వైపు మొదటిసారి ఐదు నెలలు, రెండోసారి మూడున్నర నెలలు, మూడోసారి మూడున్నర నెలలు, నాల్గవసారి 10 నెలలు ఆలస్యంగా ఎన్నికలు జరిగిన దాఖలాలున్నాయి.

జనవరి 19 నుంచి కాంట్రాక్టు కార్మికులకు పెంచిన వేతనాలు అమలు



మాట్లాడుతున్న కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్

జైపూర్: కాంట్రాక్టు కార్మికులకు జనవరి 19 నుంచి సవరించిన వేతనాలు అమలు చేయాల్సి వుందని కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం పెగడపల్లి సింగరేణి విద్యుత్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన ప్లాంట్ పరిధిలో పనిచే స్తున్న కాంట్రాక్టు కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు కార్మికుల పూర్తి బాధ్యత సింగరేణిదేనని గోవర్ధన్ పేర్కొన్నారు. ప్రతి నెల 10 లోపు కార్మికులకు వేతనాలు అందేవిధంగా యాజమాన్యం చొరవ చూపాలని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుడి బ్యాంకు ఖాతాలోకి నేరుగా జీతం సొమ్ము చేరే విధంగా చూడాలన్నారు. జీతానికి సంబంధించి పే స్లిప్ ఇవ్వా లని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వేతనాల చెల్లింపుల్లో అవకతవకలు, పనుల నిర్వహణలో ఇబ్బందులు గురించి అడిగారు. అనంతరం పవర్‌ప్లాంట్ సైటాపీస్‌లో ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్, ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ రాజేశ్‌లను కలిసి ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పులి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భట్టాచార్య, సింగరేణి వర్కింగ్ ప్రెసిడెంట్ భూర్ల లక్ష్మినారాయణ, బీజేపీ దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.